


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 12-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 157 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రైతులను మోసం చేసేందుకే
# రుణ మాఫీ జీవో విడుదల



**టీడీపీ పాలనలో ప్రజలు లాభపడ్డారో.. నష్టపోయారో ఆలోచించుకోండి**

**విశ్వసనీయతకు మోసానికి మధ్య జరుగుతున్న యుద్ధమే ఈ ఎన్నికలు**

**వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి**

కాకినాడ: నాలుగేళ్లు భాజపాతో కలిసి ఉండి టీడీపీ రాష్ట్రానికి అన్యాయం చేసింది తెదేపా అధినేత, సీఎం చంద్రబాబే అని వైకాపా అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. రాష్ట్ర విభజనకు సహకరించింది ఆయనేనంటూ మండిపడ్డారు. రైతులను మోసం చేసేందుకే ఎన్నికల షెడ్యూల్ రోజు కూడా రుణమాఫీ జీవో విడుదల చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైకాపా కార్యకర్తలపై తెదేపా ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేస్తానని ప్రకటించారు. కాకినాడలో నిర్వహించిన వైకాపా సమరశంఖారావం సభలో కార్యకర్తలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు.

**650 హామీలు నెరవేర్చలేదు..**

రాష్ట్రంలో తెదేపా చేసే అరాచకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని సూచించారు. డేటా దొంగతనం చేస్తూ చంద్రబాబు దొరికిపోయారని జగన్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో తెదేపా ఇచ్చిన వాటిలో 650 హామీలు నెరవేర్చలేదన్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు వారం ముందు చంద్రబాబు తన బినామీలకు భూముల కేటాయింపు, రాయితీలు ఇచ్చారని విమర్శించారు. కేబినెట్‌లోనూ దీనిపైనే చర్చించారని జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని దోచేస్తున్న చంద్రబాబు పాలన.. జన్మభూమి కమిటీలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు.

**లగడపాటితో దొంగ సర్వేలు ప్రకటిస్తారు**

రాజధాని నిర్మాణం ఓ గారడీ అని.. అక్కడ నిర్మించినవన్నీ దాదాపు తాత్కాలిక భవనాలే అంటూ జగన్ ఎద్దేవా తరువాయి 2లో..

## రాష్ట్రపతి భవన్‌లో
# పద్మ అవార్డుల ప్రదానోత్సవం

**4 పద్మవిభూషణ్, 14 పద్మభూషణ్, 94 పద్మశ్రీ పురస్కారాలు**





రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మ పురస్కారాలను అందుకుంటున్న ప్రముఖులలో ప్రముఖ సినీ నటుడు మళయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, ప్రముఖ సినీనటుడు, దర్శకుడు, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా వార్త 7వ పేజీలో..



## అమలాపురం, రాజమండ్రి స్థానాలు మావే..

**ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన పవన్**

అమలాపురం లోక్‌సభ స్థానం నుంచి డీఎంఆర్ శేఖర్, రాజమండ్రి నుంచి డాక్టర్ ఆకుల సత్యనారాయణ పోటీ చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ రెండు స్థానాల్లో జనసేన విజయం ఖాయమని పవన్ అన్నారు.

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో జనసేన పార్టీ వేగం పెంచింది. ఇంత వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించిన జనసేనాని పవన్ కళ్యాణ్.. తరువాయి 2లో..

## సీఈసీతో ముగిసిన తెదేపా బృందం భేటీ

దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంతో తెదేపా బృందం భేటీ ముగిసింది. ఓట్ల తొలగింపు, ఫారం -7, డేటా చోరీ వ్యవహారం తదితర అంశాలపై ఈసీకి తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు. ఈసీని కలిసిన వారిలో మంత్రులు కాలవ శ్రీనివాసులు, నక్కా ఆనంద బాబు, ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు ఉన్నారు. ఏపీలో ఓట్ల తొలగింపు అంశం, డేటా చౌర్యం తదితర అంశాలను తెదేపా బృందం ఎన్నికల సంఘం ముందుంచింది. ప్రధానంగా డేటా చోరీ, ఫారం-7 అంశాలను నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో వీవీప్యాట్‌లను సైతం లెక్కించాలని తెదేపా బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని తరువాయి 2లో..

## ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తాం



హైదరాబాద్ : ఎన్నికల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీల నేతలతో సీఈవో రజత్ కుమార్ సమావేశం నిర్వహించారు. సమావేశమనంతరం రజత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణపై అన్ని పార్టీల సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. ఎన్నికల నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరముంది. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తాం. లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా, ప్రశాంతంగా నిర్వహిస్తాం. అవసరమైన పోలింగ్ సిబ్బందిని త్వరలోనే నియమించుకుంటాం. పోలింగ్ స్టేషన్ల దగ్గర నీళ్లు, నీడ కల్పిస్తాం. ఎమర్జెన్సీ కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేస్తాం. ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఈ నెల 25వ తేదీ వరకు స్వీకరిస్తమన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల దగ్గర చునావ్ పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు రజత్ కుమార్ చెప్పారు.

## వైకాపాలో చేరిన అలీ



హైదరాబాద్: సినీ నటుడు అలీ వైకాపాలో చేరారు. సోమవారం లోటస్‌పాండ్‌లో జగన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు కండువా కప్పి జగన్ తన పార్టీలోకి ఆహ్వానించారు. గుంటూరు తూర్పు నుంచి తెదేపా తరపున అలీ పోటీ చేస్తారని తొలుత ప్రచారం జరిగింది.

అయితే, తెదేపా నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో తాను పార్టీ మారుతున్నట్లు అలీ మీడియాకు వెల్లడించారు. జగన్ మాట ఇస్తే తప్పరన్నారు.

వైకాపా గెలుపుకోసం కృషి చేయాలని జగన్ కోరారని చెప్పారు. రాజమండ్రి లేదా విజయవాడ నుంచి టికెట్ ఇస్తే తరువాయి 2లో..

## ఎన్నికల నిర్వహణకు
## వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు సహకరించాలి

- ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి తోడ్పడాలి
- కె.భాస్కర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి



విశాఖపట్నం: రానున్న ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ కోరారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో సోమవారం ఉదయం పలు రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆయన ఎన్నికల నిర్వహణ, అభ్యర్థులు పాటించ వలసిన నిబంధనలు, ఖర్చులు , పబ్లిసిటీ, ముందస్తు అనుమతులు పోలింగు స్టేషన్ల లిస్టు, ఎం ఎల్ సి ఎన్నికలకు బ్యాలట్ల రాక, పరిశీలన తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం ఎల్ సి ఎన్నికల నిర్వహణకు పోలింగ్ స్టేషన్ల లిస్టు అందిందా అని అడిగారు. ఈ ఎన్నికల నిమిత్తం బ్యాలట్ లు వచ్చాయని వాటిని పరిశీలించుకోవచ్చని సూచించారు.

అభ్యర్థుల ఎన్నికల ప్రచారం మరియు ఖర్చుల విషయమై మాట్లాడుతూ అభ్యర్థులు కరపత్రాలు, హోర్డింగులు, పబ్లిక్ మీటింగులు, మొదలగు వాటికి ముందస్తు అనుమతులను పొందాలన్నారు. ఎలక్టోరల్ రోల్ ప్రతులను అభ్యర్థులు రుసుము చెల్లించి పొందవచ్చన్నారు. తరువాయి 2లో..




## 17, 19న కేసీఆర్ బహిరంగ సభలు



హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో తెరాస శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నమూనా పోలింగ్‌ను ఈ సందర్భంగా నిర్వహించారు. దీనిలో ఎమ్మెల్యేలు అందరూ పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 8గంటలకు తెలంగాణ భవన్‌లో మరోసారి ఎమ్మెల్సీ నమూనా పోలింగ్ జరుగుతుంది. ఆ తర్వాత అక్కడి నుంచి ప్రత్యేక బస్సులో తరువాయి 2లో..



# ఏప్రిల్ 18న పుదుచ్చేరి లోక్‌సభ ఎన్నిక



యానాం : పుదుచ్చేరి పార్లమెంటరీ నియోజకవర్గానికి ఏప్రిల్ 18న ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా మార్చి 19న నోటిఫికేషన్ విడుదల, 26 వరకు నామినేషన్లకు తుది గడువు, 27న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉప సంహరణ, ఏప్రిల్ 18న ఎన్నికల పోలింగ్, లెక్కింపు మే 23న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళి ఆదివారం అమలులోకి రావడంతో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఉదయం పోలీసు అధికార్లతో ఎస్పీ రచనాసింగ్ సమావేశం నిర్వహించి చర్చించారు. అనంతరం యానాం నియోజకవర్గంలోని 13 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాల నాధికారి, ఎన్నికల రిటర్న్ అధికారి శివరాజ్ మీనా, వివిధ శాఖల అధికారులు సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి, ఎన్నికల నిర్వహణపై తీసుకోవలసిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రెవెన్యూశాఖ డిటిలు జి.సత్యనారాయణ, జయచంద్రన్, దొంతయ్య, శివశంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ స్టేషన్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను పరిపాలనాధికారి శివరాజ్ మీనా పరిశీలించారు.

# 13న లూర్దుమాత ఉత్సవం



యానాం : స్థానిక రోమన్ కేథలిక్ చర్చిలో ఈనెల 13న లూర్దుమాత ఉత్సవాన్ని నిర్వహించ నున్నట్లు చర్చి ఫాదర్ లూకస్ కల్లికట్ తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కల్గిన ఆర్‌సి.చర్చిలో గల కొండగుడిలో లూర్దుమాత ఉత్సవాన్ని నిర్వ హించడానికి ఓ ప్రత్యేకత ఉంది. 1943లొ మెరికాకు చెందిన సరకు రవాణా ఓడ విలియం జోక్టాన్ సముద్రంలో కొత్తపాలెం లైట్‌హౌస్ సమీపంలో ఇసుకలో చిక్కుకు పోయింది. ఏడాది కాలంపాటు ప్రయత్నించినా ఓడ కద ల్లేదు. దీంతో ఓడ కెప్టెన్ హచ్‌న్వేస్టీ తన భార్యతో పాటు యానాంలోని రోమన్ కేథలిక్ చర్చికి వచ్చి ఉపమాలను ధరించి లూర్దు మాతను ప్రార్థిం చడంతో ఓడ సముద్రంలోకి వెళ్ళడానికి మార్గం ఏర్పడింది. కృతజ్ఞత పూర్వకంగా లూర్దుమాత కొండగుడిని హెచ్‌న్వేస్లీ నిర్మిం చారని ప్రతీతి. అప్పటినుంచి ఏటా మార్చిలో లూర్దుమాత ఉత్సవాలను నిర్వహిస్తారు. మార్చి 14 నుంచి చర్చిలో లూర్దుమాత పల్‌కా విస్మరణ నిర్వహించి నవదిన ప్రార్థనలు నిర్వహిస్తారు. 13ను ఉదయం నుంచి లూర్దుమాత పర్వదిన కార్యక్రమాలు విశాఖపట్నానికి చెందిన పీఠాధిపతి మల్లవరపు ప్రకాష్, ఏంటోని విన్సెంట్ ఆధ్వర్యంలో జరుగు తాయి.



**18వవార్డు పరిధిలో చినవాల్తేరులో వైఎస్సార్‌సీపీ వార్డు నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం శాస్త్రోక్తంగా పూజలు చేశారు. వార్డులో అందరికి నిరంతరం అందుబాటులో ఉంటుందని, ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయుటకు ఒక వేదిక అవుతుందని అన్నారు. ప్రజలు సమస్యలు పరిష్కరించుటకు భవిష్యత్తులో మరింత తోడ్పాటు అందిస్తామని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని, ఎమ్మెల్యేగా ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లా కొండలరావు, వార్డు అధ్యక్షులు మధుపాడ రవికుమార్, పంపాన ప్రకాష్, ఆనంద్, బొట్ట వేణు, గొలగాని అప్పారావు, ఎల్లంకి బాలాజీ, రత్నం రాజు, విఠల్‌కుమార్, ఏసురత్నం, యాసిన్, గుంటుబోలు హరి, ప్రచార కమిటీ ఆలీ, నరేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.**

# అప్పన్న స్వర్ణపుష్పాల నిమిత్తం 64 వేల విరాళం



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారికి స్వర్ణపుష్పార్చనకు వినియో గించే స్వర్ణపుష్పాల నిమిత్తం విశాఖ పట్నం ప్రాంతానికి చెందిన ఎం సతీష్ దంపతుల 64వేల రూపా యలను చెక్‌ను సొమ వారం నాడు ఆలయ ఆలయ వ్యక్తిగత సహాయకులు పి.రామరావు మరియు పర్యవేక్ష కులు రాజేంద్ర కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసా చార్యులును కలిసి చెక్కను వారికి అందజేశారు.

# 31న ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉగాది సంబరాలు



ఈనెల 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహావిశాఖ నగరశాఖ వికారి నామ సంవత్సర ఉగాది సంబరాలను నిర్వహిస్తోంది. ప్రతీఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నేషనల్ ఎలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్‌లు తెలియజేశారు. సోమవారం సీతమ్మధారలోని నార్లవెంక టేశ్వరరావు భవన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో తీసు కున్న నిర్ణయాలను ప్రకటించారు. సూర్యా బాగ్‌లోని వైశాఖి జల ఉద్యానవనంలో ఈ ఉగాది సంబరాలను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు నిర్వహిస్తామని తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఆటవిడుపుగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో లక్కీడీప్ ప్రధాన ఆకర్షణగా నిలువనుందని సాంస్కృతిక కార్యక్రమాలు, పంచాంగ శ్రవణం ఉంటుందని తెలిపారు. విశాఖపట్నంతో పాటు మధురవాడ, ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి, గోపాలపట్నం, గాజువాక, పెదగంట్యాడ ఏరియాలకు చెందిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ వేడుకల్లో పాల్గొన వారందరికీ ఉచితంగా పంచాంగాలను పంపిణీ చేస్తామని వివరించారు. ఈ సమా వేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, కోశాధికారి ఎ.సాంబశివరావు, ఏపీబ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ నగరశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఇతర ప్రతినిధులు ఎం.ఏ.ఎన్.పాత్రుడు, బి.సీతారామమూర్తి, జి.శ్రీనివాసరావు, శివప్రసాద్, ఆనందరావు, బొప్పన రమేష్, కె.మురళీకృష్ణ, నాగేశ్వరరావు, చిన్నికృష్ణ, రంగధామం, కడలి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్‌ఆర్‌సీపీలోకి తోటవాణి?

పెద్దాపురం : కాకినాడ పార్లమెంటు సభ్యులు, తోట నరసింహం భార్య, వీరవరం సర్పంచ్ తోటవాణి వైయస్‌ఆర్‌సీపీలో చేరనున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు సోమవారం కాకినాడలో జగన్ నిర్వహిస్తున్న సమర శంఖారావం కార్యక్రమానికి ఎంపీ తోట నరసింహంతో పాటు, తోటవాణి కూడా జగన్‌ను కలిసి పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సందర్భంగా వాణికి వైయస్‌ఆర్‌సీపీ పెద్దాపురం లేక కాకినాడలో గాని పార్టీ టిక్కెట్టు కోరనున్నట్లు దీనిపై ఒకటి, రెండు రోజులలో జగన్, వాణికి పార్టీ టికెట్టుపై నిర్ణయం ప్రకటించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# అప్పన్నను దర్శించుకున్న సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డీజీపీ



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిని సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డిజీపీ హరిసేనవర్మ ఐ ఎ ఎస్ కుటుంబ సమేతంగా సోమవారం నాడు దర్శించుకున్నారు. సింహ గిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా,బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంత రాలయంలో అర్చకస్వాములు వీరి గోత్ర నామ ములతో ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయఅధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

# 14న భవిష్య కార్యాచరణ వెల్లడి

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో మాజీ మంత్రి పసుపు లేటి బాలరాజుకు చెందిన ముఖ్య అనుచరులు సమావేశ మయ్యారు. కొమ్మిక ఎంపిటిసి సభ్యులు దోని బాబ్జి, ఆడాకుల ఎంపిటిసి సభ్యురాలు రామాయమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల పూర్వ అధ్యక్షుడు అప్పన వెంకటరమణ, కొమ్మిక బకులూరు, చింతలపూడి, ఆడాకుల మాజీ సర్పంచ్‌లు లోవరాజు, దేవుడమ్మ, సత్యవతి, గంగయమ్మ, జి.అచ్చిరాజు, డి.శ్రీను, గణపతి తదితరులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జనసేనను వీడి ఏ పార్టీలో చేరాలో సమాలోచనలు చేస్తున్నట్లు రమణ చెప్పారు. ఈ నెల 14న భవిష్య కార్యాచరణను ప్రకట స్తామని పేర్కొన్నారు.

# నిలిచిన తాగునీటి సరఫరా

యలమంచిలి రూరల్ : పట్టణంలోని కొత్తపేట కాలనీలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి సరఫరా లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మినరల్ వాటర్ ప్లాంట్ల వద్ద రద్దీ అధికంగా ఉంటుందని పలువురు చెబుతున్నారు. వెంటనే అధికారులు నీటిని సరఫరా చేయాలని కాలనీ వాసులు కోరారు.

## సీఈసీతో ముగిసిన

# తెదేపా బృందం భేటీ

**మొదటి పేజీ తరువాయి**

అంశాలన్నింటినీ క్రోడీకరిస్తూ ఓ వినతి పత్రాన్ని అందజేసింది. మరోవైపు వైకాపా నేతలు కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని కాసేపట్లో కలవనున్నారు. ఫారం- 7కు సంబంధించిన వ్యవహారంతో పాటు అక్రమంగా ఓట్లు చేర్పించడంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరనున్నారు. ప్రధానంగా డేటా చౌర్యం అంశంపై తెలంగాణలో ఫిర్యాదు చేయడానికి గల కారణాలను వైకాపా నేతలు ఈసీకి వివరించనున్నట్టు సమాచారం.

## 17, 19న

# కేసీఆర్ బహిరంగ సభలు

**మొదటి పేజీ తరువాయి**

ఎమ్మెల్యేలు శాసనసభకు బయల్దేరి కోరింది. ఈ నెల 17న కరీంనగర్, 19న నిజామాబాద్‌లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో 2లక్షలకు తగ్గకుండా జనసమీకరణ చేయాలని ఆయన సూచించారు. ఎంపీలను గెలిపించే బాధ్యత ఎమ్మెల్యేలపైనే ఉందని ఆయన వెల్లడించారు. ఎంఐఎంతో కలిసి 17 ఎంపీ స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని తేల్చిచెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# రైతులను మోసం చేసేందుకే రుణ మాఫీ జీవో విడుదల

చేశారు. తనకు ఓటు వేయరు అనుకునే వారి ఓట్లను సామాజిక వర్గాల వారీగా చంద్రబాబు తొలగించారని ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో లగడపాటి రాజగోపాల్‌తో దొంగ సర్వేలు చేయించి ప్రకటిస్తారని.. తెలంగాణ ఎన్నికల్లో లగడపాటి సర్వే ఏమైందో అందరూ చూశారంటూ జగన్ వ్యాఖ్యానించారు.

**రాక్షస పాలనకు అంతం..**

**రాజన్న పాలనకు పంతం: జగన్**

చంద్రబాబు రాక్షస, అవినీతి పాలనను అంతం చేయండి.. సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా.. రాజన్న రాజ్యం రావాలన్నా వైసీపీ అధికారంలోకి రావాలి.

**టీడీపీ అవినీతి పాలనను**

**అంతమొందించేందుకు మంచి అవకాశం**

ఏపీ ఎన్నికలు ఐదేళ్ల చంద్రబాబు రాక్షస పాలనకు అంతం చేసేందుకు ప్రజలకు అద్భుత అవకాశమంటున్నారు వైసీపీ అధినేత జగన్. ఎన్నికల్లో మార్పునకు.. విలువలకు, విశ్వనీయతకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా.. రాజన్న రాజ్యం రావాలన్నా వైసీపీ అధికారంలోకి రావాలనే నినాదంతో పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి.. టీడీపీ పాలనలో నష్టపోయారో.. లాభపడ్డారో ఆలోచించుకోమని చెప్పాలన్నారు. సోమవారం కాకినాడలో జరిగిన వైసీపీ సమరశంఖారావం సభలో పాల్గొన్న జగన్ ఎన్నికల నగారా మోగించారు. రాష్ట్రాన్ని విడగొట్టేందుకు సహకరించింది చంద్రబాబు.. నాలుగేళ్లు కేంద్రంలో ఉండి ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని ప్రతి గ్రామంలో చెప్పండి. రైతు రుణమాఫీ, బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తామని.. డ్వాక్రా రుణమాఫీలు చేస్తామని మోసం చేశారని ప్రజలకు వివరించండి. 2లక్షల 40వేలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వరు.. ఉద్యోగం, ఉపాధి ఇస్తామని చెప్పి నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన 650 హామీలు ఇచ్చి మోసం చేశారు.. తర్వాత విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు మోసాలు చేయడంలో పీహెచ్‌డీ పూర్తి చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు పునాది గోడలు తప్ప అడుగులు ముందుకు పడలేదు. రాజధాని పేరుతో 50వేల ఎకరాలు సేకరించారు.. ఆ భూముల్లో గడ్డి తప్ప ఏమీ కనిపించడం లేదు. రాజధానిలో తాత్కాలిక భవనాల తప్ప ఏమీ లేదు.. ఆ భవనాల్లోనూ వర్షం పడితే నీళ్లతో నిండుతాయి. ఇక ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీని, 108ను నాశనం చేశారు.. ఇలా ఐదేళ్లలో టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏం చెప్పింది.. తర్వాత ఏం చెప్పింది ప్రతి కుటుంబలో చర్చ జరగాలి. మీ గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలపై చర్చించాలి.. ఎన్నికలకు ముందు జరుగుతున్న డ్రామాలపై చర్చ జరగాలిఅన్నారు. చంద్రబాబు ప్రపంచంలోనే నెంబర్ 1 అవినీతిపరుడు.. ఓటుకు నోటు కేసులో దొరికిపోయారు. ఇప్పుడు చంద్రబాబు ఉన్న ఓట్లను తొలగించి.. దొంగ ఓట్లను చేరుస్తారు. ప్రజలు ఓట్లు వేయరని తెలిసి వాళ్ల ఓట్లు తీసేయించిన నెంబర్ వన్ క్రిమినల్. గ్రామాల్లో 35 ఇళ్లకు ఒక బూత్ కమిటీ సభ్యుడు ఉన్నారు.. వీరు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి ఓటు ఉందా లేదా చూసుకోవాలి. ఓటర్ ఐడీ కార్డు మీద నెంబర్ ఉంటుంది.. 1950 నెంబర్‌కు ఎస్సెమ్మెస్ చేస్తే మన ఓటు ఉందా లేదా తెలుస్తోంది. ఓటు లేకపోతే.. వెంటనే ఫారం-6 ద్వారా ఓటును నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేయాలిఅని సూచించారు.

**ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి..**

ఎల్లో మీడియాతో లగడపాటి వంటి దొంగ సర్వేలు మీ ముందుకు వస్తారు. ఎన్నికలకు 36 గంటల ముందు సర్వే ప్రకటించడం.. ఎల్లో మీడియా ప్రచారం చేయడం బాగా అలవాటు. ఇక ఇంటిలిజెన్స్ పోలీసుల్ని చంద్రబాబు వాచ్‌మెన్ల కంటే దారుణంగా వాడుకుంటున్నారు. గ్రామాల్లో ఇంటిలిజెన్స్ వాళ్లు సర్వే చేస్తున్నారు.. వైసీపీ ఓట్లను ప్రభావితం చేసేవాళ్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవస్థల్ని ఇంత దారుణంగా ఉపయోగిస్తున్నారుఅంటూ మండిపడ్డారు.

**ముఖ్యమంత్రి ఎవరు?**

మా ఆధార్ వివరాలను ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వడానికి.. ముఖ్యమంత్రి ఎవరు? మన బ్యాంక్ అకౌంట్ వివరాలు దొంగిలించేందుకు.. ముఖ్యమంత్రి ఎవరు? మన బ్యాంక్ అకౌంట్ వివరాలు ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చేందుకు.. వ్యక్తిగత వివరాలను తన ప్రైవేట్ కంపెనీలో స్టోర్ చేసుకునేందుకు.. ఇలాంటి వ్యక్తికి ఓటు వేయాలా అని గ్రామాల్లో చర్చ పెట్టాలనిసూచించారు.

**ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి..**

అన్నొస్తాడు పిల్లల్ని బడికి పంపిస్తే.. అమ్మ ఒడి పేరుతో సంవత్సరానికి 15వేలు ఇస్తాడు. రైతులకు చెప్పండి.. అన్న సీఎం అయిన వెంటనే మే మాసం వస్తే ప్రతి రైతు చేతిలో రూ.12,500 పెడతాం.. జగన్ ముఖ్యమంత్రి అయితే అన్న చేయూత కింద 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 75 వేల రూపాయలు ఇస్తాడని చెప్పండి.. పొదుపు సంఘాలకు ఎన్నికలకు వరకు ఉన్న రుణాలు.. నాలుగు దఫాలుగా మాఫీ చేస్తాం.. మీ చేతికే ఇస్తామని ప్రతి అక్కా, చెల్లికి చెప్పండి. ప్రతి అవ్వ, తాతకు చెప్పండి.. అన్న ముఖ్యమంత్రి అయితే పింఛన్ రూ.3వేలు ఇస్తాడని చెప్పండి. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని చెప్పండి అన్నారు.

# అమలాపురం, రాజమండ్రి స్థానాలు మావే..

ఇప్పుడు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేసే పనిలో బిజీగా ఉన్నారు. తొలి విడదగా శాసనసభకు పోటీ చేసే 32 మంది అభ్యర్థులు, 9 మంది ఎంపీ అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేస్తామని సోమవారం పవన్ కళ్యాణ్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, 9 మంది ఎంపీ అభ్యర్థుల్లో ఇద్దరి పేర్లను తాజాగా పవన్ ప్రకటించారు.

అమలాపురం లోక్‌సభ స్థానం నుంచి డీఎంఆర్ శేఖర్, రాజమండ్రి నుంచి డాక్టర్ ఆకుల సత్యనారాయణ పోటీ చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ రెండు స్థానాల్లో జనసేన విజయం ఖాయమని పవన్ అన్నారు. డీఎంఆర్ శేఖర్ సోమవారం జనసేనలో చేరారు. ఆయనకి పవన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి ఆహ్వానించిన వెంటనే ఆయన్ని అమలాపురం అభ్యర్థిగా ప్రకటించడం విశేషం. రాజమండ్రి ఓఎన్‌జీసీలో ఉన్నతాధికారిగా పనిచేసిన డీఎంఆర్ శేఖర్ జనసేనలో చేరడంతో పార్టీ బలోపేతమైందని పవన్ అన్నారు. 2014లో జనసేన ఆవిర్భావ సభ నుంచి డీఎంఆర్ శేఖర్‌తో తనకు పరిచయం ఏర్పడిందన్నారు. ఆయన పార్టీలో చేరడం వ్యక్తిగతంగా తనకు ఎంతో ఆనందం కలిగిందన్నారు. ఆకుల సత్యనారాయణ కూడా తన మనసుకు ఎంతో దగ్గరైన వ్యక్తి అని ఈ సందర్భంగా పవన్ కొనియాడారు. తాను ఉద్దానం సమస్యపై నిరాహార దీక్ష చేసినప్పుడు కుటుంబ సమేతంగా వచ్చి తనతో పాటు దీక్షలో పాల్గొన్నారని గుర్తుచేశారు. వీరిద్దరూ అమలాపురం, రాజమండ్రి నుంచి జనసేన తరపున గెలవడం ఖాయమన్నారు. తమ విజయ దుందుభి ఇక్కడి నుంచే మొదలవుతుందన్నారు. మిగిలిన లోక్‌సభ అభ్యర్థుల పేర్లను త్వరలో ప్రకటిస్తామన్నారు. కాగా, డీఎంఆర్ శేఖర్ రాజమండ్రి ఓఎన్‌జీసీలో అసెట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఇక ఆకుల సత్యనారాయణ గత అసెంబ్లీ ఎన్నికల్లో రాజమండ్రి నుంచి బీజేపీ తరపున గెలుపొందారు. ఈ ఏడాది పార్టీకి, పదవికి రాజీనామా చేసి జనసేనలో చేరారు.

జనసేన దూకుడు.. అభ్యర్థుల తొలి జాబితా సిద్ధం

పార్టీ జనరల్ బాడీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసి.. 32 అసెంబ్లీ స్థానాలకు, 9 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని ఫైనల్ చేసినట్లు పవన్ కళ్యాణ్ ట్విట్టర్ ద్వారా తెలియజేశారు.

## ఎన్నికల నిర్వహణకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు సహకరించాలి

ఎన్నికల ఏజెంట్లను ఏర్పాటు గావించుకోవాలని, అయితే రాజకీయ/ ప్రభుత్వ పదవులలో ఉన్న వారిని ఏజెంట్లుగా నియమించరాదన్నారు. ఎం ఎల్ సి ఎన్నికలలో అభ్యర్థులకు ఖర్చుకు పరిమితి లేనప్పటికి వోటర్లకు వస్తు రూపేణా గాని ధనం గాని అందజేయరాదన్నారు. కులం, మతం ప్రాతిపదికగా ప్రచారం నిర్వహించరాదన్నారు. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలన్నారు. ఎన్నికలరోజున అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు వాహనాలకు అనుమతి (పాస్ లు) యిస్తామన్నారు.

సాధారణ ఎన్నికలకు సంబందించి అభ్యర్థులు ఖర్చుల వివరాలను అందజేయక పోయినా, పరిమతి దాటినా అనర్హులు అవుతారన్నారు. మన రాష్ట్రాన్ని ఎక్స్ పెండిచర్ సెంసిటివ్ రాష్ట్రంగా ఎన్నికల కమిషన్ ప్రకటించడం జరిగిందన్నారు. కాబట్టి అభ్యర్థులు వారి ఖర్చుల వివరాలను తప్పక తెలియ జేయాలన్నారు. వారి ఖర్చులపై (24/7) పరిశీలన ఉం టుందన్నారు. పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల పరిధిలో పార్టీల కార్యాలయాలు ఉండరాదన్నారు. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున ప్రతి ఒక్కరు నిబంధనలు పాటిస్తూ సహకరించాలని ఘర్షణ పడరాదని సూచించారు. చెల్లింపు వార్తలను (ప్రింట్, ఎలక్ట్రానిక్) ప్రతి రోజు పరిశీలించడం జరుగుతుందని ఆ ఖర్చును అభ్యర్థుల ఖర్చుకు చేర్చడం జరుగుతుందన్నారు. నియోజక వర్గాలలో ఆర్ ఓ ల వద్ద హోర్డింగులకు అనుమతి పొందవచ్చన్నారు.

ఈ సమావేశంలో ఎ .పి .ఎమ్.సత్యన్నారాయణ, తెలుగుదేశం పార్టీ ఎస్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్.శాంతారావు, బిజెపి కె.రంగయ్య, వై ఎస్ ఆర్ కాంగ్రెస్, ఎ. దాలిరాజు, బి ఎస్ పి మరియు సిపియం పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైకాపాలో చేరిన అలీ

పోటీ చేస్తానని తెలిపారు. జనసేనలో ఎందుకు చేరలేదన్న విలేకర్ల ప్రశ్నకు రాజకీయాలు వేరు.. ఫ్రెండ్‌షిప్ వేరు అని సమాధానమిచ్చారు. గతంలో జగన్, సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో అలీ వరుసగా భేటీ అయ్యారు. నిన్న మొన్నటి వరకూ కూడా ఆయన తెదేపాలో చేరుతారని, గుంటూరు పశ్చిమ లేదా రాజమండ్రి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయన వైకాపాలో చేరడం గమనార్హం. అలీతో పాటు ఏపీ మంత్రి దేవినేని ఉమా సోదరుడు చంద్రశేఖర్ కూడా వైకాపాలో చేరారు. జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.

## గార్బేజ్ కంపేక్షన్ సిస్టంను పూర్తి స్థాయిలో వినియోగించండి

- ఎం.యస్.ఎఫ్-3 సందర్శన
- చెత్త నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తరలించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: టౌన్ కొత్త రోడ్ ఎమ్.యస్.ఎఫ్-3 లో ఏర్పాటు చేసిన గార్బేజ్ కంపేక్షన్ సిస్టంను పూర్తి స్థాయిలో వినియోగించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం క్షేత్ర పర్యటన సందర్భముగా యం.యస్ఈఎఫ్ ను సందర్శించి పలు సూచనలు చేశారు.

చెత్త నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తరలిం చాలని ఆదేశించారు. సెలవు రోజుల్లో చెత్త పేరుకు పోకుండా చూడా లని సూచించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ -3 డా.సుధాకర్, ఇఇ గణేష్ కుమార్, యం. యస్.ఎఫ్-3 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు



దేవరాపల్లి : స్థానిక అంబేద్కర్ కాలనీ లో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మిశ్రమ స్పందన లభించింది. మాడుగుల నియోజక వర్గం జనసేన నాయకులు యర్రా రఘురాజు ,ఎం .బి హాస్పటల్ అధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 300 మందికి వైద్య పరిక్షలు జరిపి ఉచితంగా విలువైన మందులు సరఫరా చేశారు .ముందుగా అంబేద్కర్ విగ్రహానికి రఘు రాజు, మాజీ ఎమ్మెల్యే అల్లు భానుమతి ,విశాఖ మాజీ కార్పొరేటర్ యర్రా సన్యాసి నాయుడు ,సి హెచ్ .రమణ తదితరులు పూలమాల వేసీ ఘనంగా నివాళులు అర్పించి ,వైద్య శిబిరాన్ని ప్రారంభించారు .ఎం .బి హాస్పటల్ అధినేత డా కె విష్ణు ప్రసాద్ .డా కె .జ్ఞానేశ్వర్ రావు .(ఎం ఎస్ ) డా కె .కృష్ణ రాజీవ్ ( న్యూరో )డా రమ్య రోగులకు వైద్య పరిక్షలు జరిపారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘము సభ్యులు కాటపల్లి అప్పారావు ,కంకడల సన్నీ బాబు ,సబ్బవరపు రాజబాబు ;కాటపల్లి అచ్చిబాబు ,వెలుసురి అప్పారావు ,అర్జనరావు, ఎస్ .అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

### ఓటుహక్కును యువత వినియోగించుకోవాలి

**డీన్ ఆచార్య పి.హరి ప్రకాష్**

విశాఖపట్నం : ఓటు హక్కును యువత సద్వినియోగం చేసుకోవాలని ఏయూ సిడిసి డీన్ ఆచార్య పి.హరిప్రకాష్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఏయూ అంబేద్కర్ అసెంబ్లీ మందిరంలో విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. ఓటు హక్కుపై గ్రామీణ ప్రాంతాలలో సైతం అవగాహన కల్పించాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఇడి గీత ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## జివిఎంసి గ్రీవెన్సుకు 88 పిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 88 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 88 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 29 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 10 , నాలుగవ జోన్‌కు సంబంధించి 8, ఐదవ జోన్‌కు సంబంధించి 34, ఆరవ జోన్‌కు సంబంధించి 7 ఫిర్యాదులందాయి.

వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 25, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 6, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 21, అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) విభాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 15, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, ఇతరులకు సంబంధించి 19 పిర్యాదులు అందాయి.

# చట్టసభల్లో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి



డాబా గార్డెన్స్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 11 నుంచి 12 శాతం ఉన్న ముస్లింలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి న్యాయం చేయాల్సిందిగా సీఎం చంద్రబాబును ముస్లిం నేతలు మాజీ ఎమ్మెల్యే రెహమాన్, జహీర్ అహ్మద్, సాదిక్, రహంతుల్లా, సయ్యద్ రఫీ, అజీజ్ తదితరులు కోరారు. సోమవారం హోటల్ బుదిల్ పార్క్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రెహ్మాన్ మాట్లాడుతూ తాము తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఎప్పుడూ ఉంటామన్నారు. రాష్ట్రంలోని ముస్లిం ప్రతినిధులుగా తాము చంద్రబాబును ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలంటూ కోరుతున్నామన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గా ముస్లింలకు సీట్లను కేటాయించాలన్నారు. చట్టసభల్లో అన్ని వర్గాలు ఉన్నప్పుడే అందరికీ సమ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గం నుంచి ముస్లింలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ముస్లింల యువనేత సాదిక్ మాట్లాడుతూ ముస్లింలను మైనార్టీలుగా పిలుస్తారని, అదేవిధంగా రాజకీయాల్లో కూడా మైనారిటీ గానే చూస్తున్నారన్నారు. కేవలం ఓట్లు వేయడానికే ముస్లింలను ఉపయోగించు కుంటున్నారని విమర్శించారు. నారా హమారా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చెప్పిన మాటలను, వాగ్దానాలను నెరవేర్చాలని కోరారు. జనాభా ప్రాతిపదికన చూసిన తమకు ఎమ్మెల్యే సీట్లు ఎక్కువగానే కేటాయించవలసి వస్తుంది అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో ముస్లిం మధ్య ఎటువంటి విభేదాలు లేవని అందరూ ఐక్యత గా ఉన్నాం అంటూ ఆయన పేర్కొన్నారు. మత సామరస్యం గా అన్ని మతాల వారితో ముస్లింలు కలిసి మెలిసి విశాఖ దక్షిణశీ లో ఉన్నారని తమకు సీటు కేటాయించాలని కోరారు. విశాఖ నుంచి కనీసం ఒక్క ఎమ్మెల్యే సీటు ను సీఎం చంద్రబాబు ఇవ్వాలని ఈ సందర్భంగా సాదిక్ కోరారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సేఫ్టీ కార్ ర్యాలీ



డాబా గార్డెన్స్: ఆంధ్ర యూనివర్సిటీ వై.వి.యస్ మూర్తి ఆడిటోరియం లో రోటరీ అండ్ రోటరాక్ట్ క్లబ్ విశాఖ మెట్రో సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సేఫ్టీ కార్ ర్యాలీ 2019 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ కుమార్ జెండాను ఊపి ప్రారంభించగా కార్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు భద్రత ముఖ్యమన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ సంస్థ శ్రీకాకుళం నుంచి కృష్ణ వరకు గల ఆరు జిల్లాల రోడ్ సేఫ్టీ చైర్మన్ కాశీ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ ఈ కార్ ర్యాలీ లో 50 కార్లు పాల్గొన్నాయన్నారు. భద్రత, ట్రాఫిక్ రూల్స్ ప్రధానాంశంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ సమయానికి నిర్దేశించిన స్థలానికి చేరుకున్న వారికి బహుమతులను అందించామన్నారు. 2017 న కూడా ఇదే విధంగా ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమానికి ఆంధ్ర బ్యాంక్ సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారికి లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలన్నీ చూసిన తరువాతనే అనుమతిని ఇచ్చామన్నారు. కార్లో డ్రైవర్తో పాటు నావిగేటర్ కి అవకాశం కల్పించామన్నారు. అనంతరం విజేతలకు ఆంధ్ర బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ కోటిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వై వి నాయుడు, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ ప్రతినిధులు మూర్తి, రమేష్, రాములు, శ్రీనివాస్, సుబ్బారావ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 15 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి నాలుగు, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవ జోన్‌కు సంబంధించి నాలుగు, అనకాపల్లి జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## షర్టులు మార్చినంత ఈజీగా పార్టీలు మారే మీరా గంటాని విమర్శించేది

**72 వ వార్డు అధ్యక్షుడు పిసినివరాహనర్సింహం**



సింహచలం : 72 వ వార్డు పరిధి సింహాచలం స్థానిక కళ్యాణమండపం లో ఏర్పాటుచేసిన మీడియా సమవేశంలో 72 వ వార్డు అధ్యక్షుడు మాట్లడుతూ ఆదివారం జరిగిన వైస్సార్సీపీ సభలో ముత్తంశెట్టి శ్రీనివాసరావుగారు మంత్రి గంటా శ్రీనివసరావు పై మరియు సింహాచలం భూ సమస్యపై ఆయన అనుచితవాక్యలకు సమాధానం చెపుతు అయ్యా అవంతి శ్రీనివాస్ రావు మీరు షర్టులు మార్చింత ఈజీగా పార్టీలు మారిపోగలరు మీరెవరో ఎవ్వరికి తెలియదు గంటాశ్రీనివసరావు భిక్షతో మీరు రాజకీయాలకు వచ్చారు మీ ఆస్తులుకాపాడుకోవడానికి బ్లాక్ మైల్లకు బయపడి పార్టీమారిన మీరు చేసింది చెప్పుకోడానికి వైస్సార్సీపీ నాయకులు దగ్గర ఏమీలేదని అందుకు అబద్దాలుచెబుతున్నారని భూసమస్య సీఎం చంద్రబాబు దయవల్ల గంటా శ్రీనివాసరావు కృషివల్ల పరిష్కారం అయిందని దానిమీద మీరు విషంకక్కుతున్నారు అని మీకు ఎలాగూ వోట్లుపడవని తెలిసి ప్రజ లను అబద్దాలతో అయోమయానికి గురిచేస్తున్నారని మీరు ఇలాగే మాట్లాడితే టిడిపి కార్యకర్తలు భీమిలి ప్రజలు ఓట్లతో బుద్ధిచెప్తారని గంటాని టిడిపి పార్టీని విమర్శించే నైతికత మీకులేదని గట్టిగా స్పందించారు ఈ కార్యక్రమంలో టిడిపి అర్బన్ స్పోక్స్ పర్సన్ సతివాడ శంకరరావు టిడిపి నాయకులు కర్రిస్వామి ,లంక సత్తిబాబు ,గుస్థి బాబు ,లండశ్రీను ,నరవలఅప్పారావు ,మేక కాసుగోపాల్ ,పంచదార్ల శ్రీనివాసరావు ,బంటుబిల్లి రామకృష్ణ ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో విజయయాత్రకు శ్రీకారం

- సిఎం చంద్రబాబుగొప్ప దార్శనీకుడు
- ప్రజల ఆశీస్సులే మాకు దీవెనలు
- అడుగడుగునా బ్రహ్మరధం
- హారతులతో ఘన స్వాగతం

**ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



విశాఖపట్నం: దుర్గమ్మ ఆశీస్సులతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విజయయాత్రకు శ్రీకారం చుట్టారు. పేదత్తవాడల్లో సుడిగాలిలా పర్యటించారు. పేద ప్రజలను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. పేదల ప్రభుత్వానికీ మరోమారు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. శ్రీదుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తితో పూజలు చేశారు. పేద ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం పూర్ణమార్కెట్, కల్లు పాకలు, బౌడరా రోడ్డు, ప్రసాద్ గార్డెన్స్, గాజులవీధి తదితర ప్రాంతాల్లోని ప్రజలను కలుసుకున్నారు. ఆయనకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదప్రజల ఆశీస్సులే మాకు దీవెనలు అని అన్నారు. పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే గొప్ప నాయకుడు సిఎం చంద్రబాబు అని కొనియాడారు. రాష్ట్రాన్నీ అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లిన గొప్ప దార్శనికుడని కితాబు నిచ్చారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి దొంగలు ఊళ్లపై పడ్డారని.. ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్నీ నాశనం చేయాలనుకునే వారితో చేతులు కలిపి కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి ద్రోహులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. డయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్ వంటి ప్రజా కార్యక్రమాలతో అన్నీ వేళల్లో ప్రజల్లోనే ఉన్నామని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలుపెరగకుండా శ్రమించాలన్నారు. ప్రజలు అడిగిన అన్నీ అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటుల్లో ఉండి వారి మన్ననలు పొందామని గుర్తుచేశారు. బుచ్చా రామురెడ్డి, పిల్లి వరలక్ష్మి రమణ, మున్నం బాలాజీ, పైజల్ రెహమాన్, 27వ వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, గుంపిన అప్పలరాజు, నాయన జారెడ్డి, ఆలేటి వెంకటరావు, రామానంద్, బొల్లా పరదేశీ యాదవ్, బెహరా వెంకటరత్నం, వినయ్, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, జి. నరసింహాచార్యులు , విల్లూరి చక్రవర్తి, లక్ష్మి శివ ప్రసాద్, బాపూ ఆనంద్, సూరి అప్పారావు, యర్ర అప్పారావు, మెండి రమేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంజనీర్లు సమాజహితంగా పనిచేయాలి

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



విశాఖపట్నం : ఇంజనీరింగ్ నిపుణులు సమాజహితంగా పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న ఒకరోజు సదస్సు అడ్వాన్సెస్ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ శాస్త్రవేత్తలు జరిపే ఆవిష్కరణలను సమాజానికి చేరువ చేయాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందన్నారు. సాంకేతిక ప్రపంచంలో మెకానికల్ ఇంజనీర్ల అవసరత పెరుగుతోందన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ కాలానుగుణంగా విభాగంలో సదస్సులు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. తద్వారా పరిశోధకులకు నూతన విజ్ఞానాన్ని, ప్రగతిని అందించడం సాధ్యపడుతుందన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సి.హెచ్ రత్నం, సదస్సు సమన్వయకర్త ఆచార్య కె.వెంకట సుబ్బయ్య, డాక్టర్ జి.రాంబాబు ప్రసంగించారు. జామియా మిల్లిలా ఇస్లామియా ఆచార్యులు జహిద్ అఖ్తర్ ఖాన్ కీలకోపన్యాసం చేశారు.

ముగింపు కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు ముఖ్యఅతిధిగా విచ్చేసారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## గీతం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం




సాగర్‌నగర్ : స్థానిక బక్కన్నపాలెంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో ప్రత్యేక శిభిరం సోమవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్దం చేసుకోవాలన్నారు.ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాద్యాతను మరవకూడదన్నారు. గీతం విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు.

కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామ్‌మోహనరావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

100 మందికి పైగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రోజంతా పాఠశాల విద్యార్థులతో గడిపి వారికి వివిధ పోటీలను నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. బాలికలకు ఆరోగ్య పరమైన సూచినలు చేశారు.పాఠశాల ఆవరణంలో యోగా తరగతలను నిర్వహించారు.

# విజయభాను సంపాదకీయం

## రాఫెల్ రగడ

రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంపై సాగుతున్న రగడ రోజురోజుకూ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవకతవకలు జరిగాయన్న దానిపై ప్రతిపక్షాలు, కొందరు బీజేపీ అసమ్మతి నేతలు లేవనెత్తిన అంశాలకు ప్రాసంగికత పెరుగుతున్న ది. రాఫెల్ ఒప్పందంపై మీడియాలో వెలుగుచూస్తున్న విషయాలు, దానికి సమాధానం ఇవ్వాల్సిన ప్రభుత్వం, దాటవేయటానికి అడ్డదారులు తొక్కి మరింత ఇరుకున పడింది. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పంద రక్షణశాఖ అతి రహస్య పత్రాలు దొంగిలించబడినాయని సుప్రీంకోర్టుకు నివేదించటం విస్మయం కలిగిస్తున్నది. మరోవైపు రహస్య పత్రాల్లోని విషయం బహిరంగపర్చినందుకు, దొంగిలించబడిన పత్రాలు మీడియాకు ఎలా చేరాయో తెలుపాలని, రహస్య పత్రాలు సేకరించినందుకు శిక్షార్హులవుతారని మీడియాపై ప్రభుత్వం బెదిరింపులకు దిగింది. దీనిపై ప్రతిపక్షమే కాదు, ప్రజల్లోనూ కేంద్రం అనుసరిస్తున్న తీరుపై అనుమానాలు బలపడుతున్నాయి. నిజానికి అధికార రహస్యాల పేరుతో ప్రభుత్వ వాదనలు విన్న సుప్రీం ఒప్పందం విషయంలో దాఖలైన అన్ని వ్యాజ్యాలను కొట్టివేస్తూ గత డిసెంబర్ 14న తీర్పు ఇచ్చింది. కానీ ఆ తర్వాత వెలుగుచూస్తున్న వాస్తవాలపై ఆధారపడి తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై వాద ప్రతివాదనలు అధికారపక్షానికి ఇబ్బంది కలిగించేవే. ఇప్పుడు వస్తున్న ఆరోపణలపై వివరణలు, సంజాయిషీ ఇచ్చుకోవాలి. కానీ ప్రభుత్వం, రహస్య పత్రాలు దొంగిలించబడినాయని చెప్పి తప్పించుకోజూడటం మీడియాలో వెలువడిన కథనాలు సరైనవేనని పరోక్షంగా అంగీకరించినట్లే. రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలులో కుం భకోణం జరిగిందని, దానితో రక్షణ వ్యవస్థకు నష్టం జరుగటమే గాక, వేల కోట్ల రూపాయల ప్రజాధనం ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్లిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. వీటికి జవాబు చెప్పాల్సిన ప్రభుత్వం అధికార రహస్యం చట్టా న్ని అడ్డం పెట్టుకుంటున్న తీరు హాస్యాస్పదం. డిఫెన్స్ డీల్‌లో బేరసారాలు సాగిస్తున్న ఏడుగు రు సభ్యుల బ ృందంలో ముగ్గురి అసమ్మతి పత్రం పత్రికల్లో వెలుగుచూసింది. అది అవాస్తవమని కేంద్రం వాదించటం లేదు. అది దొం గ పత్రమని, నకిలీదని కూడా ప్రభుత్వం అన టం లేదు. అది దొంగిలించిన పత్రం కనుక పరిగణనలోకి తీసుకోవద్దంటున్నది. ప్రభుత్వం అధికారికంగా చేసిన అంశాలు రహస్యాలు ఎం దుకవుతాయో ఏలికలే చెప్పాలి. పెంచిన ధర లు, చెల్లించిన డబ్బు రహస్యం కాదు. కొనుగో లు చేయాలనుకున్న విమానాల సంఖ్య 126 నుంచి 36కు తగ్గించటం వెనుక కారణాలు రహస్యం కాబోదు. రక్షణ సంబంధ కొనుగోలు ఒప్పందాల విషయంలో అనుమానాలు, వాదవివాదాలు రక్షణ వ్యవస్థల మనోట్కస్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి రాఫెల్ ఒప్పందంపై రగడ దేశానికి క్షేమకరం కాదనే కేంద్రం వాదన విడ్డూరం. రాజీవ్‌గాంధీ హయాంలో జరిగిన బోఫోర్స్ కుంభకోణం విషయంలో కూడా కాంగ్రెస్ వాస్తవాలను దాచిపెట్టాలని చూసి భంగపడింది. చివరికి ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి కత్రోచి 2013లో చనిపోవటంతో విచారణ అటకెక్కింది. ఇదే కుంభకోణం పెనుభూతంలా మారి కాంగ్రెస్ పార్టీని అధికారానికి దూరం చేసిన విషయం విదితమే. బోఫోర్స్‌తో కాంగ్రెస్‌కు అంటిన మచ్చ ఇప్పటికీ పోలేదు. బీజేపీ కూడా ఎప్పుడూ దీన్నే ఆసరా చేసుకొని కాంగ్రెస్‌ను దెప్పిపొడుస్తూనే ఉన్నది. రాఫెల్ విషయంలో ఇప్పుడు బీజేపీ తీరు కూడా అలాగే కనిపిస్తున్నది. ఎప్పటిదో బ్రిటిష్ కాలంనాటి అధికార రహస్యాల చట్టాన్ని బీజేపీ వాడుకోజూడటమే పెద్ద విషాదం. జాతీయోద్యమకాలంలో బ్రిటిష్ పాలకులు ప్రజల్లో పెరుగుతున్న చైతన్యాన్ని నియంత్రించటం కోసం, వివిధ భాషల్లో వెలువడుతున్న పత్రికల నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు అందకుండా చేయటం కోసం 1889లో అధికార రహస్యాల చట్టాన్ని తెచ్చారు. దానికి మరిన్ని కఠిన నిబంధనలు చేర్చి స్వాతంత్ర్యోద్యమాన్ని అణిచివేసేందుకు వినియోగించుకున్నారు. ప్రస్తుతం ఉన్న చట్టం వలస పాలకులు 1923లో చేసింది. ఈ చట్టమే ఈ డ్బై ఏండ్ల స్వతంత్ర దేశంలో దేశాన్నేలిన పాలకులు, పార్టీలేవైనా దాన్నే యథాతథంగా వినియోగిస్తున్నారు. అధికారాన్ని నిలుపుకోవటం కోసం, అవినీతి అక్రమాలను దాచిపెట్టుకోవటం కోసం వాడుకుంటున్నా రు. సమాచార హక్కు చట్టం వచ్చి పదిహేనేండ్లు అవుతున్నా ఈ అప్రజాస్వామిక చట్టం కొనసాగుతున్నది. ఆ మధ్యకాలం చెల్లిన చట్టాలను సమీక్షించి బుట్టదాఖలు చేస్తామని మోదీ నాలుగేండ్ల కిందట ప్రకటించారు. అయినా ఈ చట్టం మాత్రం క్షేమంగా అలాగే కొనసాగుతూనే ఉన్న ది. ఈ నేపథ్యంలో చూస్తే అధికార రహస్యాలు అన్న పదమే అసమంజసమైనదే గాక పెద్ద అనుమానాస్పదమైంది. ఇలాంటి అధికార రహస్యాల చట్టాన్ని ఆత్మరక్షణ కవచంగా కేంద్ర ప్రభు త్వం వాడుకుంటున్న తీరు మరిన్ని అనుమానాలకు తావిస్తున్నది.

# మంత్రి గంటాను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : మంత్రి గంటా శ్రీనివాసరావును ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. దక్షిణంలోని ప్రస్తుత పరిస్థితుల గురించి మాట్లాడారు.

ప్రచార యాత్రలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు. రాష్ట్ర పభుత్వం అమలు చేస్తున్నసంక్షేమఫలాలకు పసుపు-కుంకుమకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని వెల్లడించారు. ఫించన్ల పెంపుతో పేద ప్రజల్లో సంతోషం రెట్టింపు అయ్యిందన్నారు.

కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకు పుషగుచ్చం అందజేశారు.

# కార్మికులకు విశ్రాంతి కల్పించాలి

**లారీ పార్కింగ్ ఏరియా ప్రారంభం .. హెచ్‌పీసీఎల్ ఉత్తర గేటు వద్ద స్థలం కేటాయింపు**

**ప్రారంభించిన పోర్టు ట్రస్ట్ చైర్మన్ కృష్ణబాబు**



విశాఖపట్నంః లారీ పార్కింగ్ ఏరియాను విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు సోమవారం ప్రారంభించారు. షీలానగర్ కాన్వెంట్ జంక్షన్ నాలుగులైన్ల రహదారిపై పోర్టు రోడ్డులోని హెచ్ పీసీఎల్ ఉత్తర గేటు వద్ద లారీ పార్కింగ్ ఏరియాను అన్ని వసతులతో నిర్మించారు. సుమారు 500 వరకూ లారీలను పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించారు. లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ పార్కింగ్ ప్రాంతాన్ని నిర్వహిస్తోంది. లారీ డ్రైవర్లు సేదతీరడానికి అలాగే కాలకృత్యాలు తీర్చుకునేం దుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ కృష్ణ బాబు మాట్లాడుతూ ఏ సంస్థలో పని చేసే కార్మికు లకైనా మూడు రకాల సదుపాయాలు కల్పించా లని తాను సూచిస్తానని వెల్లడించారు. వాటిలో మొదటిది కార్మికులకు అవసరమైన విశ్రాంతిని కల్పించడం రెండవది పని చేసే ప్రదేశంలో ఆరోగ్యకరమైన తాగు నీటిని అందుబాటులో ఉంచాలని ఇక అన్నింటి కంటే ముఖ్యమైనది మరుగు దొడ్ల సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఆయన వెల్లడించారు. వీటిని నాణ్యతతో ఏర్పాటు చేస్తే తరు వాత వాటి నిర్వహణ కూడా మెరుగ్గా ఉంటుందని ఆయన అన్నారు. పని చేసే సిబ్బంది సైతం వీటిని పరిశు భ్రంగా ఉంచుకో వాలని కృష్ణబాబు సూచించారు.

సమాజంలో లారీ డ్రైవర్లపై ఓ విధమైన అభిప్రా యం ఉందని మీరంతా జీవితంలో క్రమశిక్షణతో మెలిగితే అది మీ కుటుంబ సభ్యుల ఉన్నతికి తోడ్పడుతుందని ఆయన సూచించారు. ప్రమాదా ల కారణంగా ఎవరో సంబంధం లేని వారు అనేక బాధలు పడాల్సి వస్తుందని డ్రైవింగ్ చేసే సమ యంలో లారీ డ్రైవర్లు కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో మంచినీటి సదుపా యాన్ని కల్పించేందుకు పోర్టు మూడు కోట్ల రూపా యలను వెచ్చించిందని కృష్ణబాబు గుర్తు చేశారు. భవిష్యత్తులో డ్రైవర్ల తాగునీటి అవసరాన్ని తీర్చేం దుకు ఆర్ వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ పిఎల్ హరనాధ్ , పోర్టు ఇంజనీర్లు పిఎం రాజు, హరికృష్ణ చీఫ్ ఇంజనీర్ మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లారీ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రావాలి జగన్ కావాలి అవంతి



భీమునిపట్నం : భీమిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అవంతి.శ్రీనివాస్ సోమవారం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా 9 వ వార్డు లో రావాలి జగన్ కావాలి అవంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అవంతి కి అక్కడ ప్రజలు ఘణ స్వాగతం పలికారు అనంతరం తగరపువలస మార్కెట్ వాడ రోడ్డు మీద వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ వారి బాధలను అవంతి శ్రీనివాస్ కి తెలిపారు . ఆయన వారితో మాట్లాడుతూ సమస్య ను త్వరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసమే ప్రజాబంధు పార్టీ : పార్టీ కన్వీనర్ పెదిరెడ్ల నానజీ

ములగాడ: పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి నడిపించే వ్యక్తి నానాజీ పారిశ్రామిక ప్రాంతంలో 49 వాటి పరిధిలో గల జయంద్రి కొనలిలో ఎన్నాళ్లనుంచో పేరుకుపోయిన కాలువలు పారిశుద్ధ్య ని తొలగించకపోవడంతో అక్కడ స్థానికులు చాలా మందికి అనేక వ్యాధులు గురి అవుతున్నారు ముఖ్యంగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు పట్టిపీడిస్తున్నాయి వీటిపైన స్థానికులు అందరూ కలిసి జీవీఎంసీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజాబంధు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నానాజీ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన తక్షణమే స్థానికులతో కలిసి జీవీఎంసీ కమిషనర్ ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు జీవీఎంసీ సిబ్బంది కదలివచ్చి పారిశుద్ధ్యాన్ని తొలగించారు ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఇటువంటి కష్టం వచ్చిన కష్టానికి ముందు నేను ఉంటానని ప్రజలు ఎటువంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజా శ్రేయస్సు కోసమే ప్రజాబంధు పార్టీ ఎప్పు డు తలుపు తీసే ఉంటుందని ఆయన అన్నారు .

# సమకవి సమయం

## పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచ్చల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

| మాసం : ఫా॥శుక్ల ; తిథి : షష్ఠి రా.1.05; కృత్తిక రా.137; వ.వ.1.30ల 3.07. | మంగళవారం 12-03 -2019 |
|---|---|

**మేషం** : సాంఘిక, బంధుమిత్రాదులయందు అన్యోన్యత తగ్గును. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. వృత్తి పనివారు ఇబ్బందులకు గురవుతారు. దూర ప్రయాణాలు ఫలించవు. ఆరోగ్యం విషయంలో చికాకులు ఎదుర్కొంటారు. **వృషభం** : మిత్ర సహాయములతో మీ పనుల్లో పురోభివృద్ధి పొందుతారు. కాంట్రాక్టుదారులకు ఆందోళనలు కొన్ని సందర్భములందు ధన నష్టము సంభవించును. సినీరంగ పరిశ్రమల్లోని వారికి చికాకులు, ఒత్తిడి అధికం అవుతుంది. ప్రభుత్వ మూలక ఇబ్బందులు ఎదుర వుతాయి. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. **మిథునం** : నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. చిన్నతరహా పరిశ్రమల వారికి సంతృప్తి. ఏకాగ్రతతో కృషి చేసినట్లయితే మీ ఆశయం తప్పక నేరవేరుతుంది. ఆకస్మిక ఖర్చులు ఎదురవుతాయి. స్త్రీలకు బంధువర్గాల నుంచి ఒత్తిడి, మొహమాటాలను ఎదుర్కొంటారు. **కర్కాటకం** : నూతన వ్యాపారులకు శ్రీకారం చుడతారు. వ్యవసాయదారులు పంటల్లో లాభాలు గడిస్తారు. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. మీ ఉన్నతిని చాటుకునే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యయం చేస్తారు. బంధు మిత్రులతో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. **సింహం** : తల, కాళ్లు, చేతులు, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. వివాహ విషయంలో ఆలస్యం అవుతుంది. వాహనయోగం పొందుతారు. **కన్య** : చిన్నారుల విషయంలో పెద్దలుగా మీ బాధ్యతలను నిర్వర్తిస్తారు. పూర్వ మిత్రుల కలయిక మీకు ఎంతో సంతృప్తి నిస్తుంది. స్పెక్యులేషన్ కలసిరాగలదు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలలో రాణిస్తారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెంచుకుంటారు. కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. **తుల** : బ్యాంకులు ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. విద్యాసంస్థలలో వసతి లభిస్తుంది. ప్రియ ముు లను కలుసుకుంటారు. కొత్త ప్రాజెక్టులు చేపడతారు. ఉద్యోగంలో మానసిక అశాంతి, చికాకులు సంభవిస్తాయి. భాగస్వామిక వ్యాపారాలు, జాయింట్ వెంచర్లు లాభసాటిగా సాగుతాయి. చేతివృత్తులు, చిరు వ్యాపారులకు అశాజనకం. **వృశ్చికం** : గృహోపకరణాలు, వాహనం, విలువైన వస్తువులు అమర్చు కుంటారు. ప్రముఖులకు కానుకలు సమర్పించి ప్రసన్నం చేసు కుంటారు. **ధనుస్సు** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చు తాయి. వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు మంచి ఫలితాల నిస్తాయి. కీలకమైన వ్యవహారాలలో మెలకువ వహించండి. రుణయత్నాలలో ఆటంకాలు తొలగిపోయి రావలసిన ధనం చేతికి అందుతుంది. **మకరం** : సమయానికి కావలసిన వస్తువు కనిపించకపోవచ్చు. మీ ఆగ్రహావేశాలు అదుపులో ఉంచుకోవటం మంచిది. చెల్లింపులు,మెలకువ వహించండి. **కుంభం** : చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి కాగలవు. ఊహించని ఖర్చులు, తప్పనిసరి చెల్లింపుల వల్ల ఒకింత ఒడిదుడుకులు తప్పవు. **మీనం** :ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. బ్యాంకింగ్ పనులు మందకొడిగా సాగుతాయి.

# తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి

## సంకీర్తన



ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహా విష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటు న్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగిపోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మ స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్టించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్టితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉపనిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావి కులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట. వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికొలను, సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమైపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడ్కెన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నా నని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వ కాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్టించినట్లు చెబుతారు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఏయిర్ పోర్టులో దాడికి ఘనస్వాగతం



అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు విశాఖపట్నం ఏయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. ఇటీవల హైదరాబాద్ లోటస్‌ఫాండ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో ఆపార్టీ తీర్థం పుచ్చుకుని, జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు, నాయకులు, విశాఖ ఏయిర్‌పోర్టుకి తరలివచ్చారు. హైదరాబాద్ నుండి ఈస్ట్ వెస్ట్ విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. దాడి వీరభద్రరావు ఆయన కుమారు దాడి రత్నాకర్‌లకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. జై దాడి, జైజై దాడి అంటూ నినాదాలు చేసారు. కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ముందుగా అనకాపల్లి గవరపాలెంలో ఆయన నివాసం నుండి ద్విచక్ర వాహనాలు కార్లలో పెద్ద ఎత్తున విమానాశ్రయానికి తరలి వెళ్లారు. ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలకు దాడి వీరభద్రరావు రెండవ కుమారుడు జైవీర్ నాయకత్వం వహించారు. ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొణతాల మురళీకృష్ణ, విల్లూరి పైడారావు, బొడ్డపాటి చినరాజారావు, దాడి భానోజిరావు, కోరుకొండ రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలలకు తమ వంతు కృషి ఎన్నడూ వుంటుంది



ప్రోటీన్స్ బాటిల్స్‌ను అందజేస్తున్న దృశ్యం

పెదగంట్యాడ : అనాధ బాలలకు తమ వంతు కృషి ఎన్నడూ వుంటుందని పవన్ సేవా ట్రస్ట్ చైర్మన్ జెర్రిపోతుల ముత్యాలు అన్నారు. సోమవారం డిసైర్ సొసైటీలో అనాధ హెచ్ఐవి బాధితులకు పవన్ సేవా ట్రస్ట్ ద్వారా బ్రేక్‌ఫాస్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పదంతో వుంటూ అనాధ బాధితులకు తమ సేవా సహకారాలు ఎన్నడూ అందిస్తామని, హెచ్ఐవి బాధితులు ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రోటీన్స్ అందించే బోటల్స్‌ను ఆయన పంపిణీ చేశారు.

# రాష్టంలో దొంగలు పడ్డారు



అనకాపల్లి : రాష్టంలో ఓట్లు దొంగలు పడ్డారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెదేపా విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర అన్నారు. రాష్ట ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆయన నిలబెట్టే అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఎంతైనా ఉందని అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఈ ఎన్నికలు ఒక పరీక్షా సమయం లాంటివన్నారు. ప్రతీ ఒక్కరూ రాష్ట భవిష్యత్తు కోసం చక్కగా ఆలోచించి మంచి నిర్ణయాలు తీసుకుని టిడిపిని గెలిపించాలని కోరారు. రాష్టంలో ఓట్లు దొంగలు పడ్డారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తమ ఓట్లు ఉన్నాయో, లేదో ఒకసారి పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేసారు.లేని పక్షంలో తక్షణమే 1950 నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోనైనా చెక్ చేసుకోవాలని తెలిపారు. ఓటే ప్రజల ఆయుధం అన్నారు. దాన్ని కోల్పోవద్దని హితవు పలికారు. ఎన్నికలయ్యే వరకు ఎప్పటికప్పుడు ఓటును కాపాడుకోవాలని పేర్కొన్నారు. ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి ఒక్కరోజు కూడా అమరావతిలో ఉండకుండా హైదరాబాద్‌లో కేసిఆర్‌తో కలిసి రాష్టానికి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. దేశంలోఏ రాష్టంలోనూ జరుగని అభివృద్ధి గడిచిన ఐదేళ్లలో సిఎం చంద్రబాబు సారధ్యంలో ఏపిలో సాధ్యమైందన్నారు. ఏప్రియల్ 11న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం విజయం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామాలకు మంచినీటిని ఇవ్వాలని ఆందోళన





రోలుగుంట : మండలంలోని ఎంకె.పట్నం, ఎం.పేట, రోలుగుంట గ్రామాలకు మంచినీటి సమస్య తీర్చాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామస్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు తీవ్రంగా నీటి సమస్యతో ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. మంచినీరు లేక ప్రజలు కిలో మీటరు దూరం వెళ్లి రైతులు వ్యవసాయ మోటార్లు దగ్గర వెళ్లి మంచినీటిని తీసుకొని వచ్చే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మరింత ఎక్కువ నీటి సమస్యతో బాధపడే అవకాశం ఉంది. ఇప్పటి నుండే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా వద్దకు వచ్చిన ఇఒపిఆర్‌డి ఎం.పేట గ్రామానికి తక్షణమే రూ.3వేల లీటర్ల నీటి ట్యాంకు నిర్మాణానికి పులు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.రమణమ్మ, పార్వతి, లక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



డా. వాణిని సత్కరిస్తున్న స్టీల్‌క్లబ్ ప్రతినిధులు.

గాజువాక : మహిళలు నేడు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, మహిళలంతా ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డా. వాణి అన్నారు. స్టీల్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఉక్కునగరంలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. డా. వాణి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భవిష్యత్‌లో కూడా మరింత అభివృద్ధి చెందే దిశగా పయణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. స్టీల్‌క్లబ్ కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసమే పోరాడడమే కాకుండా మహిళా సాధికారత కోసం కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం బాగుంటుందన్నారు. చైతన్య మహిళా కళాశాల డైరెక్టర్ కె.శకుంతల మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ ఆశీస్సులు కూడా మెండుగా వుంటా యన్నారు. స్త్రీలను గౌరవించడమే కాకుండా వారి అభివృద్ధిలో అందరూ పాలు పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు ముఖ్యఅతిధి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌క్లబ్ సంయుక్త కార్య దర్శి ఎస్ తిరు పతిరావు, కోశాధికారి, జి వైదేహి, కార్యవర్గ సభ్యులు సర్వేశ్వరరావు, మహేష్, ఎన్ వీరాస్వామి, సాయిరవి, ఎస్ అప్పా రావు, టి వెంకటాద్రి, పి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి



గాజువాక : తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గాజువాక అభివృద్ధికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞకతలు తెలిపారు. ఇంకా పలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నా యని, వాటిని పూర్తి చేయడానికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. రాష్టంలో చంద్రబాబ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని, రాష్ట అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. డేటా దొంగల భరతం కూడా త్వరలో వెల్లడి అవుతుందని, ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. తనకు రెండోసారి పోటీ చేసే అవకాశం ఇచ్చిన పార్టీ అధినేత చంద్రబాబుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ధన్యవాదములు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

# 9వవార్డులో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు



విశాఖపట్నం : వైయస్‌ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియో జకవర్గం 39 వార్డు మాధవధారకు చెందిన యం.లక్ష్మి 200 మంది మహిళలు మరియు యువకులుతో కలిసి పార్టీ లోకి జాయిన్ అయ్యారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు రాష్ట కార్యదర్శి సనపల చంద్రమౌళి గారు,39 వార్డు అధ్యక్షురాలు పి.సునీత, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు గరికిన గౌరీ గారు,కృష్ణారావు మాస్టర్,విశ్వనాథ రాజు,వేణు,కిరణ్ రాజు, బొడ్డు. ఎర్రు నాయుడు, కటిమురి. సతీష్, కె.పిరత్నాకర్,యస్. పద్మా రెడ్డి నంభాళ్ళ.ఈశ్వరరావు, జియ్యాని శ్రీదర్, ధనలక్ష్మి, శైలేష్,రాజేష్, కనక, దమయంతి, శరత్, సోనీ తదితర నాయకులు పాల్గొన్నారు.

వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో మరియు 32 వ వార్డు అధ్యక్షులు కె.వి.బాబా సమక్షంలో 32 వార్డు మీజ కోలని మర్కే డయ పద్మశాలి సేవా సంఘం నాయకులు వి.తిరుపతి రావు, యస్.శ్రీనివాసరావు, పి.తీరుమూర్తి, యన్.త్రినాధ్, యం.దేవరాజ్, యన్.శ్రీనివాస్, 30మంది సభ్యులు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# ఎన్నికల కోడ్ ను గౌరవిస్తూ పోరాటాలు నిలిపివేశాం

## జనసేన నాయకులు సీతారాం



అనకాపల్లి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన తరుణంలో కోడ్ ను గౌరవిస్తూ ఇంత వరకూ రైతుల కోసం నిర్వహిస్తున్న పోరాటాలు నిలిపివేసినట్టు జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం తెలిపారు. అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టి. వెంకుపాలెం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 90 రోజుల పాటు దీక్ష చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీకి అరకొర నిధులను మంజూరు చేసి అర్థాంతరంగా క్రషింగ్ నిలిపివేసిందన్నారు. దీంతో రైతులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. దీనిని నిరసిస్తూ గడిచిన శనివారం తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీ నుంచి విశాఖ కలెక్టరేట్ వరకూ పాదయాత్రకు శ్రీకారం చుట్టామన్నారు. పాదయాత్రలో రెండో రోజు అయిన ఆదివారం సాయంత్రం తాము షీలా నగర్ వద్దకు చేరుకునే సమయానికి ఈసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో కోడ్ ను గౌరవిస్తూ యాత్ర నిలిపివేశామ న్నారు. అయితే టి. వెంకుపాలెం రైతుల విషయంలో కానీ, తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీ మీద ఆధారపడిన రైతుల విషయంలో కానీ ప్రభుత్వం చాలా అన్యాయంగా వ్యవహరించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పీలా గోవిందు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చెప్పారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి జనసేన నాయకులు శెట్టి చిరంజీవి, అనకాపల్లి జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, పాము పైడిరాజు, జ్యోతుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార విలువలపై అవగాహన ర్యాలీ



చీడిగుమ్మల గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

గొలుగొండ : మండలంలో సోమవారం చీడిగుమ్మల, కేడిపేట తదితర గ్రామాలలో పౌష్టికాహార విలువలపై, బాల్య వివాహాలు వలన ఎదురయ్యే నష్టాలపై అవగాహన కల్పిస్తూ అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరిగే పోషణ అభియాన్ సంబరాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించినట్టుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి తెలిపారు. చీడిగుమ్మల కార్యక్రమంలో ముందుగా హైస్కూల్లో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది తర్వాత చదువుకునేందుకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు.

అనంతరం కౌమారదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, అంగన్వాడీ కార్యకర్తలు మంగతాయి, సత్య గాటిలమ్మ, దేవి, రామలక్ష్మిలతో పాటుగా పలువురు మహిళలు పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఎస్కోటి సూరిబాబుగారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై మా క్లయింటు ది.07-03-2017 సం.తేదీన తన భార్యతో కలసి, కాకినాడ, ఏ.పి.యస్.పి. పెనుమర్తి బ్రాంచి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకుకు తన అక్కౌంటులో లావాదేవీల నిమిత్తమై తన యొక్క బ్యాంకు పాసు పుస్తకము మరియు చెక్కు బుక్కును తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో బ్యాంకు పాసు పుస్తకము మరియు చెక్కు బుక్కు గల కవరు పడిపోయినది. సదరు కవరు నందు 198401 నుండి 19403 మరియు 198406 నుండి 198420 నెంబరు గల చెక్కులు గలవు. సదరు విషయమై మరుసటి రోజున అనగా **ది.08-03-2017సం.తేదీన** సర్పవరం పోలీస్ స్టేషన్ నందు మా క్లయింటు కంప్లైంటు చేసి దర్మిలా స్టేషన్ వారి నుండి not traced certificate పొందియున్నారు. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పైన ఉదహరించిన నెంబరు గల చెక్కులు ఎవ్వరికైనను దొరికిన యెడల తిరిగి ఇచ్చి వేయగలరు. అట్లు తిరిగి ఇవ్వకుండా సదరు నెంబరు గల చెక్కులపై ఎవ్వరైనను ఎట్టి చర్యలు తీసుకున్నను, సదరు చర్యలకు మా క్లయింటుకు బాధ్యత లేదని, సదరు చర్యలేమియును మా క్లయింటును బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియ జేయడమైనది.

**యెరుబండి శ్రీ రంగనాయకులు,**
**న్యాయవాది,**
**డోరు.నెం.70-3-17/1,**
**ఆర్.టి.సి. కోలనీ,**
**రమణయ్యపేట,**
**కాకినాడ.**
**సెల్ నెం: 9885060061, 7396994741**


# బాలల హక్కుల సాధనకై అలుపెరగని కృషి

నర్సీపట్నం : బాలల హక్కుల ప్రజాధ్వని ద్వారా బాలల హక్కుల సాధనకై అలుపెరగని కృషి చేస్తున్నామని బాలల హక్కుల ప్రజాధ్వని జిల్లా అధ్యక్షులు గెడ్డం విజయలక్ష్మి అన్నారు. సోమవారం నర్సీపట్నం ప్రగతి సిరి స్వచ్ఛంధ సేవా సంస్థ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో బాలల హక్కుల ప్రజాధ్వని పాలక వర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న విజయలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహార లోపం గురించి కమిటీ సభ్యులందరు చురుగ్గా పాల్గనాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రాలు 1146, మినీ అంగన్వాడీలు 1142, చిన్నారులు 66,269, బాలింతలు 8505, గర్భిణీలు 7700 మంది ఉన్నారని, మాతాశిశు మరణాలు నమోదు అవుతున్నాయని, అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారం అంతంత మాత్రమేనన్నారు. దీని వల్ల రక్తహీనతకు గురై మరణిస్తున్నారని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేవన్నారు. చైల్డ్‌లేబర్, డ్రాపౌట్స్ అధికమై బాల్యం బుగ్గిపాలు అవుతుందన్నారు. అటువంటి వారిని గుర్తించి బడిలో చేర్పించాలని చదువు ప్రాముఖ్యత తెలపాలని బాలల సమస్యలు బాలలే పరిష్కరించుకోవడానికి బాలల సంఘాలు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, కళ్యాణి, కిరణ్ జ్యోతి, రమణమ్మ, సావిత్రి, లక్ష్మి, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది : ఆర్డీవో



పెద్దాపురం : లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును ఎన్నికల కమీషన్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఆర్డీ ఓ మరియు పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగు అధికారి ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూలు విడుదల కావడంతో ఫారం-7ల జారీకి అవకాశం లేదని చెప్పారు. కొత్త ఓటరు నమోదుకు మార్చి 15 వరకు గడువు ఉందన్నారు. తుది జాబితా ప్రకటన అనంతరం మార్పులు, చేర్పులు ఉండవన్నారు. నియోజకవర్గంలో సోమవారం వరకు లక్షా 98 వేల 360 ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుషులు 98 వేల 407, మహిళలు 99 వేల 936, ఇతరులు 17 మంది ఉన్నారని తెలిపారు. వీరిలో 3087 మంది అంగవైకల్యం గలవారు, చెవుడు, మూగ 206 మంది ఓటర్లు, నేత్రాలు లేనివారు 251 మంది, మానసిక వికలాంగులు 1137 మంది, వి.ఐ.పి ఓటర్లు 819 మంది ఉన్నారని చెప్పారు.

నియోజకవర్గంలో 211 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. వీటిలో 54 లొకేషన్లలో 95 క్రిటికల్ పోలింగు బూత్లు గుర్తించామని, అలాగే 60 లొకేషన్లలో 116 నార్మల్ పోలింగు స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. పెద్దాపురం అర్బన్ లో 37, మండలంలో 61, అలాగే సామర్ల కోట అర్బన్ లో 44, మండ లంలో 99 పోలింగు కేంద్రాలు ఉన్నా యని తెలిపారు. పోలింగు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలైన విద్యుత్, త్రాగునీరు, టాయి లెట్లు, ప్రాధమిక చికిత్స ఏర్పాటు చేశామని తెలిపారు.నోటిఫికేషన్ జారీ మార్చి-18, నామినేషన్ దాఖలకు గడువు పూర్చి 25, నామినేషన్ ఉపసంహరణకు గడువు మార్చి-28, పోలింగు ఏప్రిల్ -11, కౌంటింగు, ఫలితాలు ప్రకటన మే-23న ఉంటుందని తెలిపారు. ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛా వాతావరణంలో వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆర్డీఓ చెప్పారు.

# గంటా ను విమర్శింస్తే ఊరుకోం



భీమునిపట్నం: మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు కార్యాలయం లో డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు సమక్షంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. సంధర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ మంత్రివర్యులు గంటా.శ్రీనివాసరావు 1999 లో తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయ రంగప్రవేశం చేశారని, అన్నారు. 2009 లో పి.ఆర్.పి. నుండి మీకు భీమునిపట్నం టిక్కెట్ ఇప్పించి పరిచయం చేసారని, అలాంటి వ్యక్తిని, మీరు గంటా.శ్రీనివాసరావు భీమిలి తీసుకొని వచ్చాననడం హాస్యాస్పదంగా ఉందని నూకరాజు అన్నారు. ఈ 5 సంవత్సరాల కాలంలో మూడువేల కోట్ల రూపాయలతో భీమిలి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారని అందువలనే ప్రజలు గంటాకు హారతులు పడుతున్నారని తెలిపారు. డి.ఎల్.డి.ఏ. చైర్మన్ గాడు వెంకటప్పడు మాట్లాడుతూ మీరు ఎం.ఎల్.ఎ గా వున్నప్పుడు భీమిలి నియోజవర్గంలో ఏ గ్రామంలో గాని, వార్డులో గాని ఒక్క సామాజిక భవనం నిర్మించారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో ధర్మ పోరాట దీక్ష చేసినంతవరకు ముఖ్యమంత్రి పోరాట యోధులని, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నిత్య శ్రామికుడని పొగిడి రెండు రోజుల్లో పార్టీ మారిన మీరు అర్ధంలేని మాట్లాడుతున్నారని అన్నారు. జిల్లా భీమిలి ఎం.పి.పి.యరబాల కృష్ణవేణి మాట్లాడుతూ భీమిలి అసెంబ్లీ టిక్కెట్ రాలేదని ఒకే ఒక్క కారణంతో పార్టీని మారిన అవంతి అనవసరంగా నోరు పారేసుకోవద్దని ఆచితూచి మాట్లాడితే బాగుంటాదని హెచ్చరించారు. ఇప్పుడు ఎం.ఎల్.ఏ.గా గెలిపిస్తే దివిస్ కంపెనీ లో స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు ఇస్తానని చెప్తున్నారు. మరి 2009 లో మీరు ఎం.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు ఇవ్వని ఉద్యోగాలు ఇప్పుడెలా ఇస్తారో చెప్పాలని అన్నారు.జిల్లా తెలుగు మహిళా అద్యక్షురాలు కురిమిన లీలావతీ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 10వేల చొప్పున పసుపు-కుంకుమ కింద మూడు విడతలుగా చెక్కులుమంజూరు చేశారని.

మహిళలు అందరూ బ్యాంకు కి వెళ్లి డబ్బులు తీసుకుంటున్నారని, మీరు ద్వాక్రా మహిళలు కి ఇచ్చే చెక్కులు చెల్లడం లేదని చెడు ప్రచారం చేయడం ఏమిటి ప్రశ్నించారు., మీకు మంత్రి గంటా శ్రీనివాసరావు రాజకీయ భిక్ష పెట్టారని, అదే గంటా శ్రీనివాసరావు చేతులో మీరు భీమిలి నుండి ఓడిపోయి రాజకీయ సన్యాసం కి మీరు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

భీమిలి లో ఉన్నంతవరకు అభివృద్ధి ని పక్కనపెట్టి మీ కాలేజీ అభివృద్ధి కోసమే పనిచేసిన మీరు నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రవ్వ వెంకటరావు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారొజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, పైడిపల్లి నర్సింగరావు, ఊళ్ళ దుర్గారావు, సంకురుబోతు జోగారావు, బుత్తల అప్పారావు, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పొలిరాజు, గూడుపు రాజు, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, మట్టా దాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు యువత అధ్యక్షులు జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: భీమిలి డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు గంటానూకరాజు ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం నిరంతరం అప్పలనాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన రాజకీయాలలో మరింత ఉన్నత పదవులు అదిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్,చురకల రమణ, కొక్కి రి అప్పన్న, దాసరి వెంకటేష్,గిడుతూరి శ్రీనివాసరావు, వాసుపిల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పెళ్లికి ఆర్ధిక సహాయం



భీమునిపట్నం: సామయ్యవలస లో .గందవరపు ఆది లక్ష్మి పేద రజక కుటుంబానికి చెందిన అమ్మాయి.ఈ నెల 13 న వివాహం కుదిరింది. పెళ్లికి సరిపడా డబ్బులు చాలక ఇప్పటికీ రెండు సార్లు పెళ్లి ఆగింది. ఆడపిల్ల ఇంట్లో వుందని ఊర్లో అందరూ ఏదో విధంగా కొంత మొత్తం పోగు చేశారు.వుయ్ కేర్ యు సంస్థ కి చెందిన మన శ్రీను ,చిన్నారావు మాస్టర్ల విషయము తెలిసి వెంటనే మన జశ్వంత్ రెడిమేడ్స్ మల్లిబాబు మంగళ సూత్రం మరియు మణికంఠ స్వీట్స్ నాగరాజు 1000/- మరియు వుయ్ కేర్ యు కుటుంబ సభ్యులు 5000 సహాయం అందించారు.

ఈ కార్యక్రమం లో సామియ్యవలస పెద్దలు స్వామినాయుడు గారు, ధనరాజు గారు మరియు సభ్యులు వెంపాడ శ్రీనివాసరెడ్డి , వెంకటలక్ష్మి , మేరి , రాంబాబు ,సుశీల్ రావు , శివ పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థికి ఆర్ధిక సహాయం

భీమునిపట్నం: చిట్టివలస బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువు తున్న బసాన రాజశేఖర్ వుయ్ కేర్ యు,హెల్పింగ్ హేండ్స్ ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం అందజేశారు. విశాఖ లాసెన్స్ బేకాలనీ లో ఉన్న కిడ్జీ ప్లే స్కూల్ వార్షికోత్సవం సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగింది. ఈ కార్యక్రమానికి చెన్నై లో ఉన్న జి.టి అలోహ విద్యామందిర్ సిఇఓ కె.కుమరన్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా బసాన రాజశేఖర్ కు రూ.16,780 చెక్కు ను ఉన్నత చదువుల కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిడ్జీ ప్లే స్కూల్ యజమానులు ధన,పరుచూరి నిరుపమ, వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వెంకటలక్ష్మి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు

భీమునిపట్నం: ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున భీమిలి, తగరపువలస ప్రాంతాలలో ఉన్న వివిధ రాజకీయ నాయకుల విగ్రహాల ముఖాలకు జివిఎంసి సిబ్బంది ముసుగులు వేసారు. అంతే కాకుండా భీమిలి, తగరపువలస లలో ఉన్న అన్నక్యాంటీన్ లపై ఉన్న ఎన్.టి.ఆర్ చంద్రబాబు నాయుడు ఫొటోలు కూడా తీసివేసారు. వివిధ చోట్ల ఉన్న ఫ్లెక్సీలు, ఫొటోలను కూడా తీసివేసారు.

## పేదల ప్రభుత్వం కావాలంటే జగన్ రావాలి



మధురవాడ, బహిరంగ సభలతో ఎన్నికల సమారాకిని వైసీపీ తెరలేపింది సోమవారం మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి రెవెళ్లపాలెం పిల్ల సత్యనారాయణ అద్వర్యం లో జరిగిన బహిరంగ సబలో భీమిలి అభ్యర్థి అవంతి మాట్లాడుతూ అబద్దాలతో ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేసారని అభివృద్ధి పేరుతో మధురవాడ లో అనేక ప్రాంతాలను దోచుకొన్నారని విమర్శించారు, అవినీతి రహిత పాలనా కావాలన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్న అది ఒక్క జగన్ తో నే సాధ్యమని అబిప్రాయపడ్డాడు, మధురవాడ ప్రజలు తనను అశ్విరదించాలని కోరారు, ఒక్క రోజు మా కోసం పనిచేస్తే తరవాత ఐదేళ్లు మీ కోసం పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రంలో వైసీపీ పార్లమెంట్ సభ్యుడు ఎజజ సతయనారాయణ, కొయ్య ప్రసాద్ రెడ్డి, వెంపాడ శ్రీనివాస రెడ్డి, గారికిన గౌరీ, గాదె రోశిరెడ్డి, పాతిన ఎల్లాజీ, పాతిన శ్రీను,బొట్టా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు,

## ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు

### జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా



కాకినాడ : జిల్లాలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన సంఖ్యకు మించి ఓటర్లు నమోదైన పోలింగ్ కేంద్రాలకు అనుబంధగా ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలు నుండి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆర్జలరీ పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్లు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పతిపాదనల సమర్పణపై సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశాల కనుగుణంగా జిల్లాలో ఓటర్ల సంఖ్య 1400 దాటిన అర్బన్ పోలింగ్ కేంద్రాలు, 1200 దాటిన రూరల్ పోలింగ్ కేంద్రాలకు అనుబంధగా ఆర్జలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందుకు ప్రస్తుతం పోలింగ్ కేంద్రాలలో ప్రస్తుతం నమోదైన ఓటర్ల సంఖ్య, ఫారమ్-6 ద్వారా క్రొత్తగా నమోదుకు అందిన అర్హ మైన ధరఖాస్తులు, ఫారమ్-7 పరిశీలనలో నిజమైనవిగా గుర్తించి చేపట్టవలసిన తొలగింపులను పరిగణలోకి తీసుకుని, నికర ఓటర్ల సంఖ్య అర్బన్ కేంద్రాలలో 1400, రూరల్ కేంద్రాలలో 1200 దాటిన పక్షంలో వాటికి అనుబంధంగా అదే ప్రాంగణంలో అదనపు కేంద్రాలు ఏర్పాటు అవసరాలను హేతుబద్ధంగా మదించి అర్జలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమీషన్ ను కోరేందుకు ప్రతిపాదనలు సోమవారం మధ్యాహ్నం 3 గం.లలోపు సమర్పించాలని ఆదేశించారు. అలాగే నియోజక వర్గ కేంద్రాలలో ఈవియంలు, వివిపాట్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూమ్లను గుర్తించి, వాటి ఫొటోలు, వాటిలో ఓటింగ్ యంత్రాలను ఉంచే డయాగ్రమెటిక్ స్కెచ్లను సోమవారం సాయంత్రానికి సమర్పించాలని ఆదేశించారు. అలాగే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు, అది స్ట్రాంగ్ రూమ్ నుండి ఎంత దూరంలో ఉంది, యంత్రాలు, పోలింగ్ టీమ్ రాండ మైజేషన్ ప్రక్రియలు ఎక్కడ నిర్వహిం చేంది తదితర అంశాల పై సమగ్ర నివేదికలు సమర్పించాలన్నారు.

ఈ సవవేశం జాయింట్ కలెక్టర్ ఎ.వుల్లి కార్జున, జాయింట్ కలెక్టర్-2 సి హెచ్.సత్తిబాబు, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమీత్ కుమార్ గాంధీ, డి ఆర్ ఓ యం.వి.గోవిందరాజులు, జడ్ పి సిఈఓ విద్యాసాగర్, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రఘువీరారెడ్డితో సంగిశెట్టి భేటీ



పిఠాపురం : పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ఎన్.రఘువీరారెడ్డిని విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం లో ఆదివారం పిఠాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంగిశెట్టి రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా పిఠాపురం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై ఆయనకు వివరించారు. తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. తనకు సీటు కేటాయిస్తే పార్టీని నియోజకవర్గంలో గెలుపుతీరాలకు తెస్తానని ఆయనముందు ధీమావ్యక్తంచేశారు. ఈ సంధర్భంగా ఆయన రఘువీరా తప్పకుండా అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. తదుపరి మాజీ కేంద్రమంత్రి ఎం.ఎం.పళ్లంరాజును కలవగా అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ భేటీలో ఆయన వెంట పిఠాపురం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దళిత ఎజెండాకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలి

#### డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్



నర్సీపట్నం : అన్ని రాజకీయ పార్టీలు దళితుల అభివృద్ధికి అజెండాలో ప్రాధాన్యత కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విశాఖజిల్లా అంబేద్కర్ భవన్లో దళిత ఘోష కార్యక్రమంలో రాజ కీయ అజెండా ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ మూడు ఎకరాల భూమి, ప్రభుత్వమే దళితులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై ఇతరులు ఆదిపత్యం, పెత్తనం తీసేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తూ సకాలంలో స్కాలర్షిప్లు విడుదల చేయాలన్నారు. అలాగే జిల్లాలో 88 కోట్ల వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం బకాయిపడ్డ సబ్సిడిని విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డికెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు, డికెఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల చలపతి, నర్సీపట్నం డివిజన్ అధ్యక్షులు నక్కపల్లి నూక రాజు, గాతాడ సహదేముడు, నర్సింగరావు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి అమ్మవార్కి చీర సారె కార్యక్రమం



రావులపాలెం: ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవి మాత అమ్మవార్కి ఘనంగా చీర సారె సమర్పించు కార్యక్రమం రావులపాలెంలో జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు హజరత్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న 102 వాసవి క్లబ్ సభ్యులు వాసవి అమ్మవార్కి చీర సారె ఇచ్చు కార్యక్రమం రావులపాలెంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పచ్చిపలుసు నారాయణమూర్తి, రావులపాలెం వాసవి క్లబ్ అధ్యక్షుడు సమయమంతుల చైతన్య, కోశాధికారి పబ్బిశెట్టి సుబ్బారావు ల పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా 102 చీర సారెలతో నారాయణమూర్తి ఇంటి వద్దకు చేరుకున్న భక్తులు అక్కడినుండి అత్యంత భక్తి శ్రద్దలతో భారీ ఊరేగింపుగా, బాణా సంచా నడుమ, డప్పు వాయిద్యాల నడుమ వాసవి అమ్మవారి నామస్మరణతో జై వాసవి అంటూ భారీ ఊరూగింపుగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళామణులు పాల్గొని చీర సారె తీసుకొని పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం, పెనుగొండ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాసవి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని చీర సారె సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మూర్తి, సమయమంతుల శివరామ్, బత్తుల హరి ప్రసాద్, శ్రీకాకోళపు సుబ్బారావు, యక్కల సుబ్రహ్మణ్యం, సమయమంతుల కాశీ విశ్వనాధం, కంచర్ల వెంకట నాగేంద్ర అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సభ్యులు, మహిళా ఆర్యవైశ్య సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా శ్రీలక్ష్మి

### కలెక్టర్ కార్తికేయ మిశ్రా చేతులమీదుగా అత్యున్నత పురస్కారం



రావులపాలెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న సంకు శ్రీలక్ష్మి అత్యున్నత పురస్కారం అందుకున్న నేపద్యంలో పలువురు నేతలు అభినందించారు.

కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి పొడగట్లపల్లి శివారు లక్ష్మీపాలెం మినీ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా సేవలందిస్తున్న సంకు శ్రీలక్ష్మి సేవలను గుర్తించి సిడిపిఓ అనంతలక్ష్మి ఉత్తమ అంగన్వాడీ కార్యకర్తగా ఎంపిక చేసారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా జిల్లా పరిషత్ సమావేశపు భవనంలో జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ డి. సుఖజీవన్ బాబు చేతులమీదుగా సంకు శ్రీలక్ష్మి ఉత్తమ కార్యకర్త అవార్డును అందుకున్నారు.

ఈ సందర్భముగా గౌరవ పురస్కారం అందుకున్న శ్రీలక్ష్మి మున్ముందు రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు అందుకోవాలని స్థానిక శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, ఎమ్పిటిసి తోటకూర వీరవేణి సత్యనారాయణ, అల్లూరి శ్రీలక్ష్మి రామకృష్ణంరాజు, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం








దిల్లీ : హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. 2019 సంవత్సరానికి గాను 112 మంది పేర్లతో పద్మ (పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ) పురస్కారాలను ఈ ఏడాది జనవరి 25న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వివిధ రంగాల నుంచి మొత్తం 112 మందికి ఈ అవార్డులు రాగా క్రీడావిభాగం నుంచి మొత్తం తొమ్మిది మంది ఈ పద్మ పురస్కారాలకు ఎంపికయ్యారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమంలో క్రీడా విభాగం నుంచి హారిక ద్రోణవల్లి, భజరంగ్ పునియా, ఆచంట శరత్ కమల్, అజయ్ ఠాకూర్‌లు పద్మ అవార్డులను అందుకున్నారు.

### హారిక ద్రోణవల్లి

భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. 20 ఏళ్ల వయసుకే గ్రాండ్‌మాస్టర్ అయిన హారిక.. 2007-08 సంవత్సరానికి అర్జున అవార్డు గెలిచింది. ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్‌లో మూడు కాంస్యాలు గెలవడంతో పాటు అంతర్జాతీయ టోర్నీల్లో మరెన్నో పతకాలు సాధించింది. 1991 జనవరి 12న గుంటూరులో జన్మించిన హారిక 2000లో స్పెయిన్‌లో జరిగిన ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో అండర్-10 బాలికల విభాగంలో రజత పతకం గెలిచి వెలుగులోకి వచ్చింది. దీంతో హారిక తల్లిదండ్రులు రమేశ్, స్వర్ణ తమ అమ్మాయికి మరింత మెరుగైన శిక్షణ ఇప్పించారు. కోచ్ ఎన్‌వీఎస్ రామరాజు వద్ద శిక్షణ తీసుకుంటూ హారిక మరింత రాటుదేలింది.

2008 ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్‌లో పసిడి సాధించిన హారిక... 2009లో ఆసియా మహిళా చాంపియన్‌గా... 2010లో కామన్వెల్త్ చాంపియన్‌గా అవతరించింది. 2011లో గ్రాండ్‌మాస్టర్ (జీఎం) హోదా పొందిన ఆమె వరుసగా మూడు ప్రపంచ చాంపియన్‌షిప్‌లలో (2012, 2015, 2017) కాంస్య పతకాలను కూడా దక్కించుకుంది.

### శరత్ కమల్

తెలుగు వాడే అయినా, తమిళనాడులో స్థిరపడి ఆ రాష్ట్రానికే ప్రాతినిధ్యం వహిస్తూ.. అనేక ప్రపంచ స్థాయిలో పోటీల్లో మెరిశాడు. ట్రిపుల్ ఒలింపియన్' టేబుల్ టెన్నిస్ ప్లేయర్ ఆచంట శరత్ కమల్ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మ శ్రీ అవార్డుని అందుకున్నారు. గత 16 ఏళ్లలో ఆచంట శరత్ కమల్ 60 అంతర్జాతీయ పతకాలను సాధించారు.

### భజరంగ్ పూనియా

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకుంటున్న రెజ్లర్ భజరంగ్ పూనియా. రెజ్లింగ్‌లో 65 కేజీల విభాగంలో భజరంగ్ పూనియా ఇప్పటికే పలు అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొన్నాడు. కామన్వెల్త్ గేమ్స్, ఆసియా గేమ్స్‌లో భారత్‌కు అనేక పతకాలను సాధించిపెట్టాడు. ఇటీవలే బల్గేరియాలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో స్వర్ణం పతకం సాధించాడు. ఆ స్వర్ణాన్ని వింగ్ కమాండర్ అభినందన్‌కు అంకితమిచ్చాడు.

### అజయ్ ఠాకూర్

2016 కబడ్డీ ప్రపంచకప్ భారత్‌కు దక్కడంలో అజయ్ ఠాకూర్ ముఖ్యపాత్ర పోషించాడు. అజయ్ ఠాకూర్ ప్రొపెషనల్ కబడ్డీ ప్లేయర్ కాగా, ప్రస్తుతం భారత కబడ్డీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.

### క్రీడా విభాగంలో పద్మ

పురస్కాలకు ఎంపికైంది వీరే

పద్మ భూషణ్: బచేంద్రీ పాల్ (ఉత్తరాఖండ్-పర్వతారోహణ)

పద్మశ్రీ: ద్రోణవల్లి హారిక (ఆంధ్రప్రదేశ్-చెస్); బజరంగ్ పూనియా (హరియాణా-రెజ్లింగ్); సునీల్ చెత్రి (తెలంగాణ-ఫుట్‌బాల్); గంభీర్ (ఢిల్లీ-క్రికెట్); ఆచంట శరత్ కమల్ (తమిళనాడు-టేబుల్ టెన్నిస్); బొంబేలా దేవి (మణిపూర్-ఆర్చరీ); ప్రశాంతి సింగ్ (ఉత్తర్రపదేశ్-బాస్కెట్‌బాల్); అజయ్ ఠాకూర్ (హిమాచల్‌ప్రదేశ్-కబడ్డీ)

### ప్రభుదేవా భావోద్వేగం

పద్మశ్రీ అవార్డు అందుకోవడానికి ప్రభుదేవా తన తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. ప్రజలు తనపై ప్రేమ చూపించడం వల్లే ఈ అవార్డు దక్కిందని, వారికే ఈ అవార్డు అంకితం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తమిళ సాంప్రదాయ పంచెకట్టులో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. శంకర్ మహదేవన్ మహారాష్ట్ర నుంచి ఆర్ట్-వోకల్స్-ఫిల్మ్ విభాగంలో ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్‌కు పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.

































### చైనా కంపెనీ ప్రాంగణ నియామకాలకు
## 27 మంది గీతం విద్యార్థుల ఎంపిక




సాగర్‌నగర్: టెలివిజన్‌ల తయారీలో చైనాలో పేరెన్నికగన్న చైనా స్టార్ ఆప్టో ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నెలకొల్పనున్న తమ ఉత్పాదక కేంద్రంలో పనిచేయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 27 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుంది.కంపెనీ భారతీయ పరిపాలనా విభాగం మరియు మానవ వనరుల విభాగం డైరక్టర్ డేవిడ్ క్విన్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులు గల బృందం ఈ నెల 10వ తేదీ వరకు గీతంలో ప్రాంగణ నియామకాలను నిర్వహించింది.ఈ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో చైనా కంపెనీ నియామకపు అధికారి డేవిడ్ క్విన్ మాట్లాడుతూ కెంపెనీకి అవసమైన ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఆటోమేషన్, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, మెటిరియల్ సైన్స్ నేపద్యం గల ఆంధ్రప్రదేశ్ పట్టభద్రుల కోసం ఆంధ్రా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో కూడా ప్రాంగణ నియామకాలు చేపడుతున్నామన్నారు. అలాగే సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, హెచ్.ఆర్. విభాగాలకు నియామకాలు నిర్వహిస్తామని తెలిపారు. గీతం విద్యార్థుల ప్రతిభ అత్యున్నతంగా ఉందని పేర్కొన్నారు. ఇకపై తరచు గీతంలో ప్రాంగణ నియామకాలు జరుపుతామన్నారు. గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ సంస్థలు గీతంలో ప్రాంగణ నియామకాలను నిర్వహించడం విద్యార్థులకు మంచి అవకాశం అన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. గీతం ట్రైనింగ్-ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ పాల్గొన్నారు.

### వైభవంగా ప్రారంభమయిన
# శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నారసింహ స్వామి వారి శ్రీకృష్ణాపురం గోశాలలో శ్రీ సుదర్శన నారసింహ మహాయాగం అత్యంత వైభవంగా ప్రారంభమయినది. ఈ మహ యాగాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గం. లనుండి విశ్వక్షేన ఆరాధన, పుణ్యహవచనం, వాస్తుహోమం, పరిషత్, రక్షా బంధనం, ఋత్విక్వరణము, మంగళా శాసనం మొదలగు విశేష కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా యాగం ప్రారంభమయినది. స్థానాచార్యులు టీపీ రాజగోపాలాచార్యులు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు గొడవర్తి



శ్రీనివాసాచార్యులు, సీతా రామాచార్యులు ఆధ్వర్యంలో ఋత్వి కులు వేదపండితుల నడుమ ఘనంగా ప్రారంభమయినది. ఈ కార్యక్రమంలో సింహాచల దేవస్థానం దేవస్థానం ధర్మకర్త పి. అశోక్‌గజపతిరాజు దంపతులు , ఈ ఓ కె .రామచంద్రమోహన్ సతీ సమేతంగా పాల్గొనగా సింహాచలం దేవస్థాన ఏ ఈ ఓ లు సూపరింటెండెంట్‌లు, ఇతర దేవస్థాన సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

### విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో
# వైసిపి నేతల అంతర్మధనం!

- నేతల మధ్య అస్మమతి సెగలతో పార్టీలో ప్రతిష్టంభన
- ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి



ములగాడ: ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ 'ఫ్యాన్' కిందే నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో నేతల మధ్య అస్మమతి సెగ పార్టీలోనూ, పార్టీ కార్యక్రమాలపైన ప్రతిష్టంభనను కలిగిస్తోంది. నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ ప్రతిష్ట అంతకంతకూ దిగజారుతోంది. ఒకరిది రాజకీయ ప్రతిష్ట.. మరొకరిది సామాజిక ప్రతిష్ట.. ఎవరిని ఎవరు కలుపుకొని పోయే పరిస్థితి కనిపించడం లేదు. అంతర్గత వైరుధ్యంతో పార్టీ పై ప్రజలకు ఉన్న అంచనాలు తారుమారై పోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రముఖ నేతలతో వ్యక్తిగత విభేదాలు, వైరుధ్యాలు, వ్యక్తిగత దూషణలు అనివార్యమైనాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీలో సరికొత్త సమీకరణాలతో దూసుకుపోతుంటే రాజకీయంగా ప్రత్యర్థి వర్గంలో గుబులు పడుతున్న వేళ సొంత పార్టీలోనే నేతల మధ్య అంతర్మధనం కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీకి నష్టదాయకం అని ప్రజలు బహిర్గతంగనే చెబుతున్నారు. ఇక అసలు విషయానికి వస్తే విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి పట్టు కోల్పోలేదనే చెప్పాలి 2014 ఎన్నికల్లో వైసీపీ తరఫున మళ్ళ విజయప్రసాద్ పోటీ చేయనందుకే వైసిపి నేడు నియోజకవర్గంలో ప్రతిపక్ష స్థానంలో నిలబడవలసి వచ్చిందని లేకుంటే అధికారంలో ఉండేవారమని మళ్ల వర్గం అంటున్నారు. కానీ ప్రస్తుతం ఆయన తీరు పార్టీకి కొరకరాని కొయ్యగా మారిందని దానితో నేతల మధ్య రగడ రాజుకుటుందని సమాచారం. తాజాగా పశ్చిమ నియోజకవర్గంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ రాకతో పార్టీలో కొత్త ఉత్సాహం పుట్టించిన ప్రస్తుతం దాడి పార్టీకి కార్యక్రమాలకు దూరంగా ఉండడం చూస్తే నేతలలో అంతర్మధనం స్పష్టంగా కనిపిస్తుంది, దీనికి తోడు తాజాగా ఒక సమావేశంలో మళ్ళ విజయప్రసాద్ తన దగ్గరే ఉంటూ తనను పార్టీకి నష్టం కలిగిస్తున్నారని అనడం అలాగే కార్యకర్తల వద్ద బహిరంగంగా దాడిని తిట్టడం వంటివి ఆ నేతలకు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంతకాలం ఏమీ ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన వారు ఇప్పుడు మళ్ల విజయప్రసాద్ తీరును వెక్కిరిస్తున్నారు. ఏకపక్ష పోకడలు వ్యక్తిగత దూషణలు పార్టీకి మంచిది కాదని అధిష్టానం చెబుతున్న ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఇదే ధోరణిలో కొనసాగితే తమకి నచ్చడం లేదని దాడి వర్గం అంటుంది పార్టీ కోసమే మొట్టమొదటి నుంచి పనిచేశామని అయినప్పటికీ పార్టీలో తమను చిన్నచూపు చూస్తున్నారని దాడి వర్గం ఆరోపిస్తున్నారు. మరి ఇలాంటి సమయంలో బలమైన నాయకుడు దాడిని కలుపుకొని పోతారా? లేక ఎప్పటిలాగానే అసంతృప్తిని వెళ్లగక్కుతారా? వేచి చూడాల్సిందే.

## ఉక్కు భద్రతలో సీఐఎస్ఎఫ్ కీలకం

- యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్న సిబ్బంది
- సిఐఎస్ఎఫ్ ఏర్పడి 60 వసంతాల పూర్తి
- గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎమ్‌డి పికె రథ్




పెదగంట్యాడ : విశాఖ ఉక్కు కర్మాగార భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతదళం (సిఐఎస్ఎఫ్) ఎంతో కీలకమని స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి పికె రథ్ స్పష్టం చేశారు. సిఐఎస్ఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా స్టీల్‌ప్లాంట్ సిఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక వేడుకలు ఘనంగా జరిగాయి. స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి పికె రథ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై సిఐఎస్ఎఫ్ జవాన్ల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సిఐఎస్ఎఫ్ ఆవిర్భవించి నేటికి 50 ఏళ్ళు పూర్తయ్యిందని దేశంలోని ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ, భద్రతలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది చేస్తున్న కృషి అద్వితీయమన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆస్తులను కాపాడడంతో పాటు భద్రతలో సిఐఎస్ఎఫ్ కీలక భూమిక పోషిస్తున్న దన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సిఐఎస్ఎఫ్ యూనిట్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక వేడుకల సందర్భంగా సిఐఎస్ఎఫ్ జవాన్లు యుద్ధ విన్యాసాలు, అకస్మాత్తుగా జరిగే దాడులను ఎలా ఎదుర్కోవాలో తెలిపే ప్రదర్శనలను ప్రదర్శిస్తూ ఆహూతులను ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ఇర్ఫాన్‌అహ్మద్, డిప్యూటీ కమాండెంట్ (ఫైర్) ఎకె వర్మ, అసిస్టెంట్ కమాండెంట్ పుష్పేంద్రకుమార్, ఉక్కు డైరెక్టర్ (ఫైనాన్స్) వివి వేణుగోపాల్‌రావు, ఇడి (పిఅండ్‌ఐఆర్) దెబాసిష్‌రాయ్, ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె అయోధ్యరాం, వైటి దాస్, స్టీల్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ, వైఎస్ఆర్‌టియుసి ప్రధాన కార్యదర్శి వై మస్తానప్ప, స్టీల్ ఇంటక్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి సంపూర్ణం, స్టీల్ బిఎమ్ఎస్ నాయకులు శేషగిరిరావు, నాయకులు కెఎస్ఎన్ రావు, జివి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### నీరవ్ మోదీ మీద ఛార్జిషీట్

ముంబయి: పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజా ఛార్జిషీట్‌ను దాఖలుచేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)కు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నీరవ్ మీద మనీ లాండరింగ్ వ్యతిరేక చట్టం కింద దాఖలు చేసిన ఈ అనుబంధ ఛార్జిషీట్‌లో అతడితో పాటు మరికొందరి పేర్లను చేర్చింది. ముంబయిలోని మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రత్యేక న్యాయస్థానంలో సోమవారం దీన్ని దాఖలు చేసింది.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com